ఈనాడు
ఖమ్మం
బుధవారం 3 జనవరి 2018 16 పేజీలు

భద్రాచలం సబ్ కలెక్టర్‌గా

పమేలా సత్పతి



భద్రాచలం సబ్ కలెక్టరుగా పమేలా సత్పతి నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. నాలుగేళ్ల కిందట భద్రాచలం సబ్ కలెక్టరుగా నారాయణ భరత్ గుప్తా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం సబ్ కలెక్టర్ల బాధ్యతలు ఆర్డీవోలకు అప్పగించారు. భద్రాచలం బాధ్యతలు 2017లో ఆర్డీవో శివనారాయణరెడ్డి స్వీకరించారు. ప్రస్తుతం కొత్తగా సబ్ కలెక్టరును నియమించడంతో ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన ఆర్డీవో బదీలపై వెళ్లనున్నారు. చాలా కాలం తరువాత సబ్ కలెక్టరును నియమించడంతో భద్రాచలం అభివృద్ధి దిశగా పయనించేందుకు అవకాశాలు ఉన్నాయి. గతంలో ఐటీడీఏ పీవోగా ఐఏఎస్ అధికారి ఉండే వారు. ఐటీడీఏకు ప్రస్తుతం ఐఏఎస్ లేరు. **భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే**

సమీకృత భవనం..



నిర్మాణమే అవశ్యం

వి.వెంకటాయపాలెంలో కలెక్టరేట్

ఈనాడు, ఖమ్మం

ఆధునిక హంగులు.. అన్ని కార్యాలయాలు ఒకేచోటే లక్ష్యంగా నిర్మాణం.. సమీకృత(ఇంటిగ్రేటెడ్) కలెక్టరేట్ భవనం. జిల్లా పునర్విభజన అనంతరం అన్ని జిల్లా కేంద్రాల్లో సమీకృత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ క్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో ప్రాథమిక అడుగులు పూర్తి చేసుకున్నాయి.

జిల్లా పరిపాలనకు గుండెకాయలాంటి కార్యాలయం కలెక్టరేట్. జిల్లా దశ, దిశను నిర్దేశించే మార్గదర్శి జిల్లా పాలనాధికారి(కలెక్టర్). ప్రస్తుతం కలెక్టరేట్ ఒక చోట.. వివిధ విభాగాలు(డిపార్ట్‌మెంట్లు) మరోచోట ఉండడంతో కొన్ని చిన్నచిన్న ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కో విభాగం ఒక్కో ప్రదేశంలో ఉండడంతో ఆయా శాఖల హెచ్‌వోడీలు కలెక్టరేట్‌గా దూరంగా ఉండేవి. ఈ నేపథ్యంలో నూతన కలెక్టరేట్ నిర్మాణం ఆవశ్యంగా మారింది.


వి.వెంకటాయపాలెంలో ఖమ్మం కలెక్టరేట్

ఖమ్మం కలెక్టరేట్ భవన నిర్మాణం రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామ సమీపంలో నిర్మించనున్నారు. స్థానికంగా 26 ఎకరాలు 24 గుంటల భూసేకరణకు గతంలోనే **మిగతా 2వ పేజీలో**

బతుకు.. బిక్కుబిక్కు

రాత్రయితే భయంకరమైన శబ్దాలు.. ఏ వైపు నుంచి రాళ్లు వచ్చి తగులుతాయోనని బిక్కుబిక్కుమంటూ పేలుళ్లు ఆగే వరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం వెళ్లదీత. సొంతింటి కల కళ్లెదుటే పగుళ్లతో చెదిరిపోతున్నప్పటికీ ప్రశ్నించలేని పరిస్థితి. ఎదిరిస్తే ఎక్కడ దాడులు చేస్తారోనని మౌనరోదన.. సమస్యను అధికారులకు విన్నవించినా పట్టించుకోని వైనం. ఇదీ పాల్వంచ మండలం తోగ్గూడెంలోని గిరి'జనం' దుస్థితి.

- **తోగ్గూడెంలో నిబంధనలకు విరుద్ధంగా క్వారీలు**
- **పేలుళ్లతో భయభ్రాంతులకు గురవుతున్న సమీప ప్రజలు**



క్వారీలో కొనసాగుతున్న పనులు

క్వారీల దుమ్ముతో పంటలపై తీవ్ర ప్రభావం

నిఘా

పాల్వంచగ్రామీణం, న్యూస్‌టుడే

మండలంలోని తోగ్గూడెం గ్రానైట్ రాళ్లకు ప్రసిద్ధి. ఇక్కడ 11 క్వారీలు, అయిదు క్రషర్లు ఉన్నాయి. వీటిలో ఆరు క్వారీలు అధికారికంగా నడుస్తుండగా.. మరో అయిదు లీజు గడువు ముగిసి నెలలు గడిచినా, అనుమతులు తీసుకోకుండా అలానే నడిపిస్తున్నారు. ఇక్కడ నుంచి మెటల్ జిల్లాలో అనేక పనులకు వాడుతుంటారు. గ్రానైట్స్ సైతం మంచి నాణ్యతగా ఉండడంతో ఎక్కువగా ఈ గ్రామం మెటల్‌నే అధికారులు వాడుతుండడం గమనార్హం.

50 నుంచి 100 అడుగులు రిగ్..

రాళ్లను పగల కొట్టడానికి క్వారీ నిర్వాహకులు 50 నుంచి 100 **మిగతా 2లో**



రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం.. 11లో

సాగర్ నీటి చుక్కకు పక్కాగా లెక్క



హైడ్రో బోర్డు అమర్చిన బోటును సాగర్ కాలువలో తిప్పుతూ నీటిని లెక్కిస్తున్న దృశ్యం

కేంద్ర జలసంఘం ఆధ్వర్యంలో పర్యటిస్తున్న బృందం

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

నాగార్జున సాగర్ జలాశయం నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు కుడి, ఎడమ కాలువల ద్వారా సరఫరా అవుతున్న నీటి లెక్కలు పక్కాగా తేల్చేందుకు కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలోని అధికారుల బృందం మంగళవారం తన పని ప్రారంభించింది.

ఇలా లెక్కింపు

నాగార్జున సాగర్ జలాశయం వద్ద ఎడమ కాలువకు విడుదల చేస్తున్న నీరు అక్కడి నుంచి దిగువకు కాలువలో ప్రవహిస్తున్న నీరు ఎక్కడ ఏవిధంగా ఉందనే అంశాన్ని పక్కాగా లెక్కించేందుకు హైడ్రో బోర్డు పరికరాన్ని వినియోగిస్తున్నారు. ఈ హైడ్రో బోర్డు అడుగు భాగంలో సెన్సర్లు ఉంటాయి. బోటుకు హైడ్రో బోర్డు పరికరం బిగించి నిలకడగా నీరున్న ప్రదేశంలో బోటును తిప్పుతూ అక్కడ నీటి ప్రవాహం ఎంత ఉందనేది లెక్కిస్తారు. వైఫై ద్వారా ల్యాప్‌ట్యాప్‌కు అనుసంధానం చేసి ప్రతి పాయింట్‌లో నీటి లెక్కను నమోదు చేస్తారు. ఇప్పటికే ప్రధాన కాలువపై పలు ప్రాంతాల్లో టెలీ మెట్రీ పరికరాలు బిగించారు. వాటి పనితీరుపై పలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఎడమ కాలువ చివరన ఖమ్మం జిల్లా తర్వాత ఏపీలోకి ప్రవేశిస్తుంది. ఎడమ **మిగతా 2వ పేజీలో**



నీటి లెక్క కొలిచే హైడ్రో బోర్డు అడుగు భాగంలో ఏర్పాటు చేసిన సెన్సర్లు

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. జి.సరిత, మందమర్రి; 2. కె. స్వరూప, సెంటెనెరీ కాలనీ, పెద్దపల్లి; 3. కె.లావణ్య, నిజామాబాద్; 4. ఎస్.ఆకాంక్ష, నారాయణఖేడ్; 5. కె.కరుణ, హైదరాబాద్; 6. ఎం. నిరోష, మందమర్రి; 7. కె.వరలక్ష్మి, హైదరాబాద్, 8. ఎస్.సరస్వతి, గోపాల్‌పూర్; 9. ఎస్. స్రవంతి, భూపాలపల్లి; 10. స్వప్న, హన్మకొండ. విజేతల వివరాలను ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

అధికారులే న్యాయం చేయాలి

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: ఖమ్మం అర్బన్ ఏరియాలో తాము కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలను ఆక్రమించడమే కాకుండా తామే ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించామని తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం ప్రాంతవాసులు దొడ్డా గాంధీప్రసాద్, ఎం.శ్రీనివాస్, డి.సీతారామయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఓ ప్రకటనలో కోరారు. 24 మందికి సంబంధించిన స్థలంలో గతంలోనే రెవెన్యూ సర్వే జరిగిందన్నారు. ప్రస్తుతం తమపై ఆరోపణలు చేస్తున్న వ్యక్తులే స్థలాన్ని ఖాళీ చేస్తున్నట్లు కాగితం రాసి ఇచ్చారన్నారు. ఓ వ్యక్తి తమను బెదిరించి డబ్బు డిమాండ్ చేశారని ఆరోపించారు. సదరు భూమి ప్రభుత్వానిదే అయితే రెవెన్యూ అధికారులే దాన్ని స్వాధీనం చేసుకుంటారని, అది ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన భూమి అని రెవెన్యూ శాఖే తేల్చిన విషయం గమనించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

బతుకు.. బిక్కుబిక్కు

(మొదటిపేజీ తరువాయి) అడుగుల రిగ్ తవ్వి ఆ గుంతల్లో అమ్మోనియా సల్ఫేట్, ఉప్పు కూర్చి రాత్రి వేళల్లో పేలుళ్లు జరుపుతున్నారు. ఈ క్రమంలో పెద్ద రాళ్లు పైకిలేచి స్థానికంగా ఉన్న ఇళ్లపై పడుతున్నాయి. వాటి ధాటికి తోగ్గూడెం ఒడిశా క్యాంపు, తోగ్గూడెం తండాల్లో రేకులు ధ్వంసమవుతున్నాయి. పేలుళ్ల సమయంలో ఇళ్లల్లో ఉన్న సామగ్రి అదిరి కిందపడిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. జగన్నాథపురం, నాగారం తదితర మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఊర్లు సైతం పేలుళ్లప్పుడు భూకంపం వస్తే ఎలా అదురుతుందో అదే తరహా పరిస్థితి కనిపిస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితులు క్వారీ యజమానుల్ని ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారు. క్వారీలకు సంబంధించిన పేలుడు సామగ్రి పార్శిల్ కేంద్రాల నుంచి వస్తున్నట్లు సమాచారం.

క్వారీలు నడవకుండా తీర్మానం చేస్తే...

క్వారీలు నడవకుండా తీర్మానం చేస్తే వీళ్లపై ఒత్తిడులు తీసుకొచ్చారు. స్థానికంగా ఉన్న కొందరు పెద్ద మనుషులను ఆర్థికంగా ప్రలోభానికి గురిచేసి ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఆరు నెలలకు రూ.20-26 లక్షలు ఇవ్వడానికి అంగీకారం కుదిర్చినట్లు సమాచారం. దీంతో ఎవరైనా క్వారీలు నిర్వాహకుల్ని ప్రశ్నిస్తే, కొందరు పెద్ద మనుషులే బెదిరింపులకు దిగుతున్నారు. గిరిజనుల పేరుతో అనుమతులు తీసుకొచ్చి వాళ్లకు తులమో.. ఫలమో అప్పగించి గిరిజనేతరులు వ్యాపారం చేస్తున్నారు. ఏడాదికి ఒక్కో క్వారీ నుంచి రూ. కోట్లల్లో వ్యాపారం జరుగుతుంది. రాయల్టీ మాత్రం సక్రమంగా కట్టడంలేదు. ఉన్నతాధికారులు స్పందించి బినామీ క్వారీలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



చోద్యం చూస్తున్న అధికారులు

తోగ్గూడెం క్వారీల్లో అక్రమంగా వ్యాపారం జరుగుతున్నప్పటికీ ఏ అధికారులు నోరుమెదపట్లేదు. శక్తివంతమైన పేలుళ్లకు పాల్పడుతున్నప్పటికీ పట్టించుకొన్న నాథుడే లేడు. ఈ క్రమంలో ప్రతి నెలా సంబంధిత శాఖల్లోని కొందరు అధికారులకు మామూళ్లు వెళ్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీన్ని ఆసరా చేసుకున్న అక్రమార్కులు ఓ మూడు క్వారీ నిర్వాహకులు అటవీ శాఖాధికారుల భూముల్లో పాగా వేశారు. రోజుకు కొంచెం తవ్వుకుంటూ పాల్వంచ ఆర్‌ఎఫ్ భూముల్లోకి వెళ్తుండడం గమనార్హం. గతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో వేసిన సరిహద్దు స్తంభాలు సైతం అక్కడ లేకపోవడం గమనార్హం. డీఎఫ్‌వో రాంబాబు ఇటీవల ఆ స్థలాన్ని పరిశీలించి ఓ కాపలాదారుని ఏర్పాటు చేశారు. వేరే రేంజ్‌లకు చెందిన ఏడుగురు అధికారులతో ఓ బృందాన్ని సర్వే చేయడానికి ఏర్పాటు చేశారు. వారం పది రోజుల్లో సర్వే నిర్వహించి అటవీశాఖ భూముల్లోకి వచ్చినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.

నిబంధనలు తుంగలో తొక్కి..

క్వారీలను పరిశీలిస్తే పెద్ద అగాథాలను తలపిస్తున్నాయి. అనుమతులకు మించి ఎక్కువ లోతు తవ్వకాలు చేపడుతున్నారు. నిత్యం పేలుళ్లకు పాల్పడుతూ అక్రమంగా సంపాదిస్తున్నారు. రాయల్టీ సైతం సక్రమంగా కట్టట్లేదు. నిబంధనల ప్రకారం ఒక క్యూబిక్ మీటర్‌కు రూ.100 కట్టాలి. ఆ డబ్బు సక్రమంగా కట్టట్లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముడిసరుకును నాగారం మీదుగా అక్రమంగా తరలిస్తున్నారు. అధికారులు స్పందించి క్వారీలపై చర్యలు తీసుకోకుంటే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. దీనిపై మైనింగ్ ఏడీ లక్ష్మీప్రసాద్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరేందుకు చరవాణిలో ప్రయత్నించగా అందుబాటులో లేరు.

తగ్గుతున్న పంటలు దిగుబడి

క్వారీలు, క్రషర్లు నుంచి వెలువడుతున్న దుమ్ముతో పంటల దిగుబడి తగ్గిపోతోందని పరిసర ప్రాంతాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వారీలకు చుట్టుపక్కల వందల ఎకరాలు ఉన్నాయి. రైతులు పత్తి, మిరప, వరి సాగు చేస్తున్నారు. క్వారీల నుంచి వెలువడుతున్న దుమ్ముతో పత్తికి దిగుబడి సక్రమంగా రావట్లేదు. వారు విక్రయించే పత్తి దుమ్ముతో ఉండడంతో దళారులు మద్దతు ధరకు కొనుగోలు చేయట్లేదని వాపోతున్నారు. క్వింటా రూ.2500 నుంచి రూ.3000 మాత్రమే కొంటున్నారన్నారు. ఇదేమంటే పత్తి నల్లగా ఉండడంతో సీసీఐలో తీసుకోవట్లేదని ఇస్తే ఇవ్వు లేకుంటే లేదని దళారులు తెగేసి చెప్పడంతో రైతులు చేసేదేమి లేక తెగనమ్ముకొంటున్నారు.

తెరపై ఈనాడు

నర్తకి	ఖాకీ
వినోద	ఎంసీఏ
శ్రీతిరుమల	టైగర్ జిందాహై
ఆదిత్య	ఒక్క క్షణం
కిన్నెరసాని	2కంట్రీస్
శ్రీనివాస	హలో
శ్రీసుందర్	ప్రాజెక్ట్

చికెన్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	91
రిటైల్ ధర	106
చికెన్ విత్ స్కిన్	148
చికెన్ స్కిన్‌లెస్	175



ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి రామయ్యకు సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయం తలుపులు మూస్తారు. ఆ తర్వాత తలుపులు తెరిచాక రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు

ప్రతీరోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామివారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ. 100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయస్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహస్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100.

శాశ్వత సేవలు(పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామివారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ.10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ.1116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ. 2500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ.10 వేలు చెల్లించాలి.


సమీకృత భవనం.. నిర్మాణమే అవశ్యం

నిర్మాణ వ్యయం: రూ.31.41 కోట్లు

(మొదటిపేజీ తరువాయి) అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఈ క్రమంలో 19 ఎకరాలకు సంబంధించి రైతులతో అంగీకారం కుదిరింది. మరో 7.24 గుంటల స్థలానికి సంబంధించి అంగీకారం కుదరాల్సి ఉంది. ఇదీ కూడా పూర్తయితే పనులు ప్రారంభించడమే తరువాయి. ఇప్పటికే భూసేకరణకు సంబంధించి రూ.27 కోట్లు అవసరమని ప్రభుత్వానికి నివేదిక వెళ్లింది. మరో రూ.2 కోట్లు మెయింటనెన్స్‌లో భాగంగా కావాలని, మొత్తం రూ.29 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపించారు. ఇప్పటి వరకు ఒప్పందం కుదుర్చుకున్న రైతులతోపాటు మిగతా రైతులకు కూడా పరిహారం చెల్లించి త్వరలోనే పనులు ప్రారంభించే వీలుంది.

ఊపందుకొన్న కొత్తగూడెం కలెక్టరేట్ పనులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత భవనం నిర్మాణ పనులు ముమ్మరం అయ్యాయి. కొత్తగూడెం-పాల్వంచ 30వ జాతీయ రహదారి మార్గంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మైనింగ్ కళాశాల (కేఎస్‌ఎం)కు చెందిన 25 ఎకరాల 18 కుంటల స్థలాన్ని ఇటీవల పాల్వంచ రెవెన్యూ అధికారులు ఆర్‌అండ్‌బీ శాఖకు అప్పగించారు. దీనికి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆ ప్రదేశంలో ఉన్న పిచ్చిమొక్కలను, చెట్లను తొలగించారు. అటవీ ప్రాంతంగా ఉన్న గుట్టను తొలిచేశారు. గుట్ట భాగం చదును చేసే క్రమంలో తీసిన మట్టిని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న లోయ ప్రాంతంలో కలెక్టరేట్ నిర్మాణ స్థలంలో పోస్తున్నారు. ట్రాక్టర్లు, యంత్రాలతో పనులు చేపడుతున్నారు. నిర్దేశిత సమయం కంటే ముందే సమీకృత భవన నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలున్నాయి. జిల్లా పాలనాధికారి, సంయుక్త పాలనాధికారితోపాటు వివిధ శాఖలకు సంబంధించిన హెచ్‌వోడీలు అంతా ఒకేచోట ఉండేలా కార్యాలయాన్ని జీప్లస్2 కేటగిరిలో నిర్మిస్తున్నారు. కార్యాలయానికి సమీపంలో కలెక్టర్, జేసీ నివాస గృహాలు కూడా నిర్మించనున్నారు. ఒకే స్థలంలో వివిధ శాఖల అధిపతులు ఉండనున్నారు. ఫలితంగా ఒక్కో హెచ్‌వోడీ దగ్గరకు కనుసన్నల్లోనే కలుసుకొనే వీలుంటుంది. ప్రస్తుతం నిర్మిస్తున్న కలెక్టరేట్ సముదాయం జాతీయ రహదారికి అనుకొని ఉండడంతో రవాణా సౌకర్యం మెరుగుపడనుంది.



వి.వెంకటాయపాలెంలో ఖమ్మం ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం

సాగర్ నీటి చుక్కకు పక్కాగా లెక్క

(మొదటిపేజీ తరువాయి) కాలువలో నీటి సరఫరాలో 43 శాతం ఆవిరి తదితర రూపాల్లో వృథా అవుతోందని తెలంగాణకు చెందిన నీటిపారుదల శాఖ అధికారులు లెక్కించగా ఏపీ అధికారులు అభ్యంతరం తెలిపారు. దీంతో కృష్ణా నదీ యాజమాన్య మండలి కేంద్ర జల సంఘం అధికారులతో నీటి సరఫరాలో వృథా ఎంతనేది కచ్చితంగా తేల్చేందుకు రెండు కమిటీలను నియమించింది. ఈ రెండు కమిటీలు మంగళవారం నాగార్జున సాగర్ జలాశయం నుంచి ఎడమ కాలవపై నీటి లెక్కలు నమోదు చేస్తున్నాయి. ఈకార్యక్రమం మరో వారం రోజులు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

సాగర్ ఎడమ కాలువ ప్రారంభం సహా దేవులపల్లి రిజర్వాయర్, పాలేరు రిజర్వాయర్ సహా టెలీ మెట్రీ ఏర్పాటు చేసిన ప్రదేశాలు, సుమారు 400 పైగా తూముల వద్ద నీటి విడుదల లెక్కలు ఎంతనేది లెక్కించనున్నారు. మంగళవారం సాగర్ ఎడమ ప్రధాన కాలువకు జలాశయం నుంచి 8772 క్యూసెక్కుల నీరు విడుదల చేయగా దిగువన 10 కి.మీ. వద్ద లెక్కించగా 8618 క్యూసెక్కుల సరఫరా ఉన్నట్లు లెక్క తేలింది. ఈ విధంగా సాగర్ ఎడమ కాలువ ప్రారంభం నుంచి ఖమ్మం జిల్లాలోని సరిహద్దు వరకు సుమారు 285 కి.మీ. పొడవునా 400 పైగా పాయింట్లలో నీటి లెక్కలు నమోదు చేయనున్నారు. వాటన్నింటిని సరాసరిగా లెక్కించి నీటి వృథా ఎంతనేది తేల్చి కృష్ణా నదీ యాజమాన్య మండలికి నివేదిక సమర్పించనున్నారు. ఇదే సమయంలో మరో బృందం టెలీ మెట్రీల పనితీరుపై అధ్యయనం చేస్తోంది. ఆ బృందం సైతం నివేదిక ఇవ్వనుంది.

కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలోని డిప్యూటీ డైరెక్టర్ ఆనందర్‌కుమార్ నేతృత్వంలో సహాయ డైరెక్టర్ రమేశ్‌బాబు, ఖమ్మం ఎన్నెస్పీ మానిటరింగ్ ఈఈ మంగళపుడి వెంకటేశ్వర్లు, కల్లూరు ఎన్నెస్పీ ఈఈ నరసింహారావు, ఏపీకి చెందిన నూజివీడు, జగ్గయ్యపేట ఎన్నెస్పీ డీఈలు శ్రీనివాస్, పరశురామరెడ్డి బృందంలో ఉన్నారు.

వ్యవసాయ మార్కెట్ ధరలు

సరకు	కనిష్ఠ	గరిష్ఠ
పత్తి	4300	5100
ఎండుమిర్చి	7500	9000
తాలుమిర్చి	4000	4000
పెసలు	2850	4200
కందులు	3100	4080
వేరుసెనగకాయలు	2800	2800
మొక్కజొన్నలు	1160	1160

10 లోగా అభివృద్ధి నివేదికలను అందించండి: కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి జిల్లాలో జరిగిన అభివృద్ధి నివేదికలను శాఖల వారీగా ఈ నెల 10 లోపు అందజేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించిన నివేదికను క్లుప్తంగా రూపొందించాలని సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో పలు విభాగాల జిల్లా అధికారులతో ఆయన సమావేశమయ్యారు. 2017 ఏప్రిల్ నుంచి 2017 డిసెంబరు వరకు ఆయా శాఖలు అమలు చేసిన అభివృద్ధి పథకాలను ఒక్క పేజీకి మించకుండా పూర్తిగా తెలుగులో రూపొందించాలని సూచించారు. 10వ తేదీ లోపు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారికి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



పెరిగిన ఆయిల్‌పాం గెలల ధర

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: ఆయిల్‌పాం గెలల ధర రూ.9,054 నుంచి రూ.9,325కు పెరిగింది. మంగళవారం హైదరాబాద్‌లో ధరల నిర్ణయ కమిటీ సమావేశమైంది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీ ఆదేశాల సూచన మేరకు ఉద్యానశాఖ కమిషనర్, వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శి, పలువురు అధికారులు ధరల నిర్ణయంపై సమావేశం అయ్యారు. ఆయిల్‌ఫెడ్ ఉన్నతాధికారుల సమక్షంలో 18.43 ఫార్ములా ప్రకారం ధరలు నిర్ణయించారు. డిసెంబరు 2017లో టన్ను ఆయిల్‌పాం గెలల ధర రూ. 9,054 ఉండగా జనవరికి రూ.9,325 పెంచారు. ఈ మేరకు ఆదేశాలు జారీ అయ్యాయి. పెరిగిన ధరలు ఈ నెల (జనవరి) నుంచే అమలు చేస్తున్నట్లు తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ప్రాంతీయ మేనేజరు బి.రాజశేఖరరెడ్డి తెలిపారు.

జిల్లా రవాణా శాఖాధికారిగా బాధ్యతల స్వీకరణ

కొత్తగూడెం గణేశ్‌టెంపుల్, న్యూస్‌టుడే: జిల్లా రవాణాధికారిగా భీమిరెడ్డి కృష్ణారెడ్డి పూర్తి అదనపు బాధ్యతలను మంగళవారం స్వీకరించారు. తొలుత భద్రాచలం రాములవారిని దర్శించుకున్న ఆయన కొత్తగూడెంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయానికి చేరుకొని బాధ్యతను చేపట్టారు. 1987లో ఖమ్మంలో ఎస్ఎస్‌పీగా విధుల్లో చేరిన కృష్ణారెడ్డి ఆ తర్వాత కరీంనగర్‌లో ఏవోగా పని చేశారు. అనంతరం గత ఆరున్నరేళ్లుగా కొత్తగూడెం ఆర్టీవో కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై పూర్తిగా అవగాహన ఉందని శాఖాపరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయన్నారు. జిల్లా అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



బాధ్యతలు స్వీకరించిన కృష్ణారెడ్డి

కార్పొరేటర్ల ధిక్కార స్వరం

★ సమస్యల పరిష్కారం లేనప్పుడు ఆమోదం ఎందుకు
★ స్థాయి సంఘ సమావేశంలో సభ్యుల ఆవేదన

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: డివిజన్లలో తిరిగే పరిస్థితి లేదు. చిన్న సమస్య వస్తే పరిష్కరించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేసే అధికారి లేరు. 2017-18 ఆర్థికసంవత్సరం ప్రారంభమై 9నెలలు గడిచినా ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పని నగరంలో చేపట్టలేదు. ఎల్ఆర్ఎస్ నిధులు, నగరపాలక సాధారణ నిధులు రూ.80కోట్లతో చేపట్టనున్న 150పనులకు సంబంధించి ఇప్పటి వరకు ప్రతిపాదనలు సిద్ధంచేయలేదు. వాటికి టెండర్లు ఎప్పుడు నిర్వహిస్తారు. పనులు ఎప్పుడు చేపడతారో తెలియని అయోమయ స్థితిలో ఉన్నామంటూ నగరపాలకసంస్థ స్థాయి సంఘం సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరపాలకసంస్థ సమావేశమందిరంలో నిర్వహించిన స్థాయి సంఘం సమావేశంలో సభ్యులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. కలెక్టర్ చెప్పారని ఈ పనుల ఆమోదం కోసం వెంటనే సమావేశం ఏర్పాటుచేశారు. మరి మా సమస్యలపై అడిగితే సమావేశం ఏర్పాటుచేయడంలేదు. ఇదే విధంగా కొనసాగితే తాము ఆ ప్రాంతంలో ఇళ్లు ఖాళీచేసి వేరేప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, వెంటనే అభివృద్ధి పనులు చేపట్టకపోతే డివిజన్‌లో ఉండే పరిస్థితి లేకుండాపోయిందని వారు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇదే తరుణంలో మేము సూచించిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరించలేనప్పుడు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కరించేందుకు తమ ఆమోదం ఎందుకని, వాటిని నగరపాలక సాధారణ సమావేశంలోనే వాటిపై నిర్ణయం తీసుకుందామని చెప్పి స్థాయి సంఘ సమావేశంలో ప్రతిపాదించిన పనులను తాము ఆమోదించమని అధికారపార్టీ సభ్యులే తిరస్కరించడం నగరపాలకంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో మేయర్ డాక్టర్ పాపాలాల్, కమిషనర్ సందీప్‌కుమార్ ఝూలు అత్యవసరంగా వీటిని చేపట్టాల్సి ఉందని కోరగా సభ్యులు దానికి తిరస్కరించారు. సమావేశంలో ఉపమేయర్ బత్తుల మురళీప్రసాద్, సభ్యులు కనకల లక్ష్మీ, పునుకొల్లు నీరజ, షౌకత్‌అలీ, రామ్మూర్తినాయక్, పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

8న సాధారణ సమావేశ ప్రతిపాదనలపై చర్చ

ఈ నెల 8వ తేదీన కార్పొరేటర్లతో సమావేశం ఏర్పాటుచేసి డివిజన్ల వారీగా సమస్యలను తెలుసుకున్న అనంతరం వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధంచేయాలని, సంక్రాంతి పండుగ అనంతరం నగరపాలకసంస్థ సాధారణ సమావేశం నిర్వహించాలని సభ్యులు నిర్ణయించారు.



నగరపాలక సమావేశమందిరంలో స్థాయి సంఘం సమావేశం దృశ్యం

★ ప్రతిపాదించిన అంశాల్లో రైల్వే అండర్‌బ్రిడ్జికి స్థల సేకరణకు సంబంధించిన అంశాన్ని, దానవాయిగూడెంలో అవసరమైన రోడ్డుకు సేకరించిన ప్రైవేటు స్థలానికి సొమ్ములు చెల్లించేందుకు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ్యులు తిరస్కరించారు. రోడ్లపై పశువులు తిరిగితే వాటిని టేకులపల్లి గోశాలకు తరలించడంతోపాటు ఒక్కో పశువుకు రోజుకు రూ.100 జరిమానాతోపాటు వాటిని మేపినందుకు రోజుకు రూ.400 చెల్లించే తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు.

జీవో నంబరు 58ని వెంటనే ఉపసంహరించుకోవాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వర్తక సంఘం అధ్యక్షుడు కొప్పు నరేశ్‌కుమార్

ఖమ్మం వ్యవసాయం, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెం.58ని తక్షణమే ఉపసంహరించుకోవాలని వర్తక సంఘం అధ్యక్షుడు కొప్పు నరేశ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రూ.20వేలు ఉన్న డిపాజిట్‌ను ఇప్పుడు ఏకంగా రూ.25లక్షలకు వరకు పెంచడం దారుణమైన విషయమన్నారు. నగదు డిపాజిట్, బ్యాంక్ గ్యారంటీలాంటి నిబంధనలతో మార్కెట్‌లో అడ్తిదారులు వ్యాపారం చేయలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఈవిషయంలో ప్రభుత్వం సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్‌లో పనిచేస్తున్న కమీషన్‌దారులు రైతులకు ఇంత వరకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవన్నారు. ఖరీదుదారులు సకాలంలో డబ్బులు చెల్లించక పోవటం వల్ల అనేక మంది అడ్తిదారులు నష్టపోతున్నారు తప్ప రైతులకు చెల్లించకుండా ఉండటం లేదని అన్నారు. ఇప్పటి వరకు ఉన్న పాత విధానాన్నే లైసెన్సుల రెన్యూవల్ విషయంలో అమలు చేయాలని నరేశ్‌కుమార్ కోరారు. విలేకరుల సమావేశంలో వర్తక సంఘం ప్రధానకార్యదర్శి గొడవర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కురువెళ్ల ప్రవీణ్‌కుమార్, సహాయకార్యదర్శి పత్తిపాక రమేశ్, అడ్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నున్నా కోదండరాములు, దిగుమతిశాఖ అధ్యక్ష, కార్యదర్శులు వీరెల్లి యుగంధర్, మాటేటిరామారావు, సభ్యులు పాపారావు, ఉప్పల్‌రావు, నర్సింహారావు, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

తాకే తెరలో సైగల సంభాషణ

క్లిక్.. క్లిక్



సాంకేతిక పరిజ్ఞానం బధిరులకు బంధువుగా నిలుస్తోంది. స్మార్ట్ ఫోన్ల పుణ్యమా అని దూరంగా ఉన్న వారితోనూ వీడియోకాల్‌లో సైగలతో సంభాషిస్తున్నారు. ఖమ్మం కలెక్టరేట్‌లో సైగలతో ఇతర ప్రాంతంలోని బధిరునితో తాకే తెర(టచ్ స్క్రీన్)లో సంభాషిస్తున్న దృశ్యాన్ని మంగళవారం 'ఈనాడు' ఛాయాగ్రాహకంలో బంధించింది. -చిత్రం: కె.శ్రీనివాస్

23చెరువుల ఆధునికీకరణకు రూ.5.72కోట్లు

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: మిషన్ కాకతీయ పథకం నాలుగోదశ కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 చెరువుల అభివృద్ధికి రూ.5.72కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. తద్వారా ఆయకట్టు పరిధిలోని 1119 ఎకరాల భూమి సాగులోకి రానున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు.

న్యాయవాదుల సహకార ఎన్నికల బరిలో 23 మంది

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా బార్ అసోసియేషన్ సహకార సంఘం ఎన్నికలు ఈనెల 5న జరుగనున్నాయి. 12మంది డైరెక్టర్ల ఎన్నికకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికల బరిలో 23మంది నిలిచారు. ఈ మేరకు ఎన్నికల అధికారి వరప్రసాద్ మంగళవారం ఎన్నికల జాబితాను విడుదల చేశారు. ఎన్నికలు ఉదయం గం.10 నుంచి మం.2.30వరకు జరుగుతాయని తెలిపారు. గెలుపొందిన 12మంది డైరెక్టర్లు సొసైటీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. మొత్తం 314మంది న్యాయవాద ఓటర్లు ఉన్నారు. ఓట్ల లెక్కింపు, ఫలితాలు అదేరోజు సాయంత్రం ప్రకటించనున్నారు.

జేఎల్ఎం ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఉన్న జేఎల్ఎం ఉద్యోగార్థులకు వారం రోజుల పాటు ఉచిత శిక్షణను అందించనున్నట్లు ఐటీడీఏ బాధ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం మేదరబస్తీలోని అంబేడ్కర్ ఐటీడీఏలో ఈ నెల 5 నుంచి వారం రోజుల పాటు నిపుణులతో అభ్యర్థులకు రాత పరీక్ష, విద్యుత్తు స్తంభాలు ఎక్కడంలో మెలకువలు నేర్పించనున్నట్లు ఐటీడీఏ కరస్పాండెంట్ వెలన్‌కుమార్ తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు పాస్‌పోర్టు, ఐటీడీఏ ధ్రువీకరణ పత్రంతో ఐటీడీఏ కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

ఆర్టీసీకి ముక్కోటి ఆదాయం

ఖమ్మం గట్టయ్యసెంటర్, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఖమ్మం డిపో నుంచి 30 ప్రత్యేక బస్సులు నడపడంతో ఆర్టీసీ సంస్థకు అదనపు ఆదాయం చేకూరింది. ఏకాదశి సందర్భంగా డిసెంబరు 28, 29 తేదీలలో మొత్తం 30 ప్రత్యేక బస్సులను 14829 కిలోమీటర్ల మేర తిప్పడంతో ఆదాయం రూ.4.30లక్షలతో పాటు ఓఆర్ 71 శాతం సాధించామని డీవీఎం జి.జగన్ తెలిపారు.

సీతారామ ప్రాజెక్టు భూ సేకరణ పనులు వేగవంతం చేయండి

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్.కె.జోషి

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.కె.జోషి ఇక్కడి ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన కలెక్టర్ రాజీవ్‌గాంధీ, సంయుక్త కలెక్టర్ ఎం.రాంకిషన్, సీతారామ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌తో మాట్లాడారు. ప్రాజెక్టు పనులు, భూ సేకరణకు సంబంధించిన వివరాలను గ్రామ స్థాయిలో అందరికీ తెలిసేలా ప్రకటనలు ఇవ్వాలని సూచించారు. మార్చి 31 లోపు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తి స్థాయిలో ఉండాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ మాట్లాడుతూ.. భూ సేకరణకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఇప్పటి వరకు రూ.17 కోట్లు పరిహారంగా చెల్లించామని, మరో రూ.50 కోట్లు వరకు అవసరం ఉందని తెలిపారు. ఈ నిధులతో మరో 600 ఎకరాల భూ సేకరణ చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. సీతారామ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ సుధాకర్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు రూ.150 కోట్లతో పనులు చేపట్టామని, మొత్తం 8 ప్యాకేజీలుగా తీసుకున్నామని ఇందులో 4 ప్యాకేజీల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని వివరించారు. అటవీ శాఖ అనుమతులు రాగానే మిగిలిన పనులను కూడా వేగవంతం చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇందుకు ప్రిన్సిపల్ కార్యదర్శి స్పందిస్తూ.. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో ఏవైనా అడ్డంకులు వస్తే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ కుసుమకుమారి, సీతారామ ప్రాజెక్టు ఈఈ బాబూరావు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ, జేసీ రాంకిషన్, చీఫ్ ఇంజినీర్ సుధాకర్ తదితరులు

5న దివ్యాంగుల బస్‌పాస్ మేళా

తల్లాడ, న్యూస్‌టుడే: మండలంలోని దివ్యాంగులకు ఈనెల 5న బస్‌పాస్ మేళా నిర్వహించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ జవ్వాది వెంకటేశ్వరబాబు తెలిపారు. తల్లాడలోని శ్రీశక్తి భవనంలో దివ్యాంగులకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు బస్‌పాస్ మేళా నిర్వహిస్తామన్నారు. వికలాంగుల కొరకు ఏర్పాటుచేసిన బస్‌పాస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కూరగాయల ధరలు (కిలో రూ॥ల్లో)

సత్తుపల్లి గ్రామీణం: టమాటా 10, దొండకాయలు 24, బెండ 30, బీర 40, పచ్చిమిరప 30, కాకర 26, క్యారెట్ 50, గోరుచిక్కుడు 30, పొట్లకాయ 10, ఆనపకాయ(ఒకటి) 10, మునగ(ఒకటి) 10, అరటి(ఒకటి) 6, ఆలుగడ్డలు 20, ఆకు కూరలు(కట్ట) 3, దోసకాయ 24, చామదుంప 30, కందగడ్డ 60, బీట్‌రూట్ 36, కీరదోస 26, ఉల్లిగడ్డ 45, వంకాయ 20, క్యాబేజి 36, చిక్కుడుకాయలు 40.

అర్హత ఉన్నా.. అమలేది?

❒ అభివృద్ధికి నోచుకోని సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రి ❒ శిథిలావస్థలో భవనం ❒ నెరవేరని మంత్రుల హామీలు


ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న రోగులు

న్యూస్‌టుడే - సత్తుపల్లి గ్రామీణం

సత్తుపల్లిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పెద్దాసుపత్రిగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. నాడు సత్తుపల్లి తాలూకా ప్రభుత్వాసుపత్రిగా దీనిని ఏర్పాటు చేశారు. 1976లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఈ ఆసుపత్రి గదులను పెంచేందుకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా... 1978లో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ గదులను ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు ఎందరో రోగులు ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు. ప్రమాదాల సమయంలో ఈ ఆసుపత్రికి కేవలం ప్రాణాలను కొంత వరకు నిలపుదల చేసే సామర్థ్యం మాత్రమే ఉందేకాని.. పూర్తిస్థాయిలో ప్రాణాలను కాపాడే సామర్థ్యం లేక కీలక సమయాల్లో బాధితుల ప్రాణాలు పోతున్నాయి. పరిసర ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలు, ఇతర కారణాలతో ప్రజలు మృత్యువాత పడకుండా చేసేందుకు సంబంధిత వైద్యులు, సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సత్తుపల్లి ఆసుపత్రిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిగా తీర్చిదిద్ది, 100 పడకల స్థాయికి పెంచి అధునాతన పరికరాలతో కూడిన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.


పెచ్చులూడుతున్న గది పైకప్పు


కూలిపోయే స్థితిలో ఉన్న నీటి ట్యాంకు

వంద పడకల స్థాయికి పెంచాలి..

సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి నిత్యం 400కు పైగా రోగులు వైద్య సేవలు పొందుతుంటారు. 50 నుండి 60 వరకు ఇన్‌పేషెంట్స్‌గా సేవలు పొందుతున్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల స్థాయిని బట్టి ఈ ఆసుపత్రిలో వంద పడకలు ఉండాల్సి ఉండగా కేవలం 50 పడకలే ఉన్నాయి. సిమాంక్ కేంద్రంలో 30 పడకలే ఉన్నాయి. లక్ష్యాన్ని మించి వైద్య సేవలు అందిస్తున్న ఈ ఆసుపత్రిలో గతేడాది ఓపీలో సుమారు 20వేల మంది, 770 మంది ఇన్‌పేషెంట్లు, కాన్పులు నెలకు 61 మందికి కావాల్సి ఉండగా 120 వరకు అవుతున్నాయి. రక్త పరీక్షలు నెలకు 3వేల మందికి, వెయ్యికి పైగా కుక్క కాటు రోగులకు సూది మందులు ఇస్తున్నారు. సత్తుపల్లి ప్రాంతం ఆంధ్రా సరిహద్దుకు సమీపంలో ఉండటంతో ఈ ఆసుపత్రికి కృష్ణ, పశ్చిమగోదావరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచీ, నియోజకవర్గంలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాలకు చెందిన రోగులు పెద్దసంఖ్యలో వస్తూ వైద్యసేవలు పొందుతున్నారు.



సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

శిథిలావస్థలో ఆసుపత్రి భవనం...

ఆసుపత్రి భవనాన్ని 40ఏళ్ల క్రితం నిర్మించడంతో శిథిలావస్థకు చేరి వర్షాకాలంలో శ్లాబు నుండి నీటి చమ్మ వస్తోంది. దీంతో గదుల్లోకి నీరు చేరి రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్లాబు పెచ్చులూడి ఇనుప చువ్వలు దర్శనమిస్తున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న జలభాండాగారం శిథిలావస్థకు చేరి కూలేలా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కేసీఆర్ కిట్‌ను ప్రవేశపెట్టి ఇస్తుండటంతో కాన్పుల సంఖ్య మరింత పెరిగిందని వైద్యులు పేర్కొంటున్నారు.

నెరవేరని మంత్రుల హామీలు...

ఏడాది క్రితం ఈ ఆసుపత్రిని జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి సందర్శించారు. వైద్యులు, రోగులు ఆసుపత్రి సమస్యలు వారికి విన్నవించారు. అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త ఆసుపత్రిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఆ హామీలు అమలు కాలేదు. రోగులు ఎప్పటిలానే ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నూతన ఆసుపత్రి నిర్మించి, అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

తల్లాడ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం వేడుకలను తల్లాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు ఏర్పాటుచేసిన నూతన సంవత్సరం కేకును ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ విజయాలు సొంతం కావాలని, ప్రతి పనిలో శుభం కలగాలని ఆంకాక్షించారు. ఎంపీడీవో ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఏపీవో కోటయ్య, ఏపీఎం శ్రీనివాసరావు, ఈవోఆర్డీ సుందర్‌రెడ్డి, ఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉప తహసీల్దార్లకు సన్మానం

తల్లాడ, న్యూస్‌టుడే: తల్లాడ మండలంలో భూప్రక్షాళన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన ఇద్దరు ఉపతహసీల్దార్లను మంగళవారం రెవెన్యూ అధికారులు ఘనంగా సన్మానించారు. భూప్రక్షాళన రెవెన్యూ గ్రామ సభలకు తల్లాడ మండలానికి ప్రత్యేకంగా ఇద్దరు ఉపతహసీల్దార్లు నియమితులయ్యారు. తల్లాడ మండలంలో భూప్రక్షాళన రెవెన్యూ గ్రామసభలను విజయవంతంగా నిర్వహించిన ఉపతహసీల్దార్లు సత్యనారాయణ, సాదియా సుల్తానాను తహసీల్దార్ జి.శిరీష పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు ప్రసన్నకుమార్, శ్రీనివాసరావు, జహీదాబేగం, మౌనిక, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి

తల్లాడ, న్యూస్‌టుడే: తల్లాడ మండలం ముద్దునూరు గ్రామ పంచాయతీ ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వ అధికారులు తక్షణ విచారణ జరిపించాలని ముద్దునూరు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొరకొప్పు రామారావు, మల్లారావు, రాధ, నాగరాజు, వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రూ. 21.50 లక్షల గ్రామపంచాయతీ నిధులు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టారో ప్రజలకు వివరించాలని తెలిపారు. పంచాయతీ నిధుల దుర్వినియోగంపై తక్షణమే విచారణ జరిపించి ప్రజలకు మేలు చేయాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ భాస్కర్‌నాయక్

వ్యాధులపట్ల అప్రమత్తం చేయండి

కల్లూరు, న్యూస్‌టుడే : సీతాకాలంలో వచ్చే జలుబు, క్షయ, నిమోనియా, బ్రాంకాయిటీస్ వంటి వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌ఓ భాస్కర్ నాయక్ అన్నారు. మంగళవారం కల్లూరు పీహెచ్‌సీలు ఆశా, ఏఎన్‌ఎంలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28వ తేదీన పల్స్‌పోలియో కార్యక్రమం సందర్భంగా చిన్నారుల జాబితా తయారి చేయటంతోపాటు, వలస వచ్చిన వారి పిల్లల జాబితా తయారీ చేయాలని కోరారు. అదే క్రమంలో ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పుల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి మాధవి, హెచ్‌ఈఓ వెంకటనారాయణ, హెచ్‌ఎస్‌లు పెద్దపుల్లయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.


బంగారు బ్రాస్‌నెట్ అందజేస్తున్న రాఘవ

దొరికిన సొమ్మును అందజేసిన మానవత్వం

వేంసూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం వేంసూరులో దొరికిన సొమ్మును పోగొట్టుకున్న వ్యక్తికి అందజేసి మానవత్వాన్ని నిలబెట్టుకున్న సంఘటన ఇది. మండల పరిషత్తు కార్యాలయంలో అటెండరుగా పనిచేస్తున్న నర్సమ్మ కుమారుడు నవీన్ చేతికున్న బంగారు బ్రాస్‌నెట్ పోగొట్టుకున్నాడు. బ్రాస్‌నెట్ విలువ రూ. 70వేలవరకు ఉంటుంది. వేంసూరు బస్టాండ్ వద్ద మీసేవ కేంద్రం సమీపంలో బ్రాస్‌నెట్ పడిపోయింది. ఆబ్రాస్‌నెట్ మీసేవ కేంద్రం యజమాని మీనాకు దొరికింది. ఆమె విచారించగా నర్సమ్మ కుమారుడు బ్రాస్‌నెట్ పోగొట్టుకున్నట్లు తెలిసింది. దీంతో వెంటనే నర్సమ్మకు ఫోన్ చేసి సమాచారమందించారు. మంగళవారం ఉదయం మండల పరిషత్తు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో మీనా భర్త రాఘవ బ్రాస్‌నెట్ నర్సమ్మకు అందజేశారు. మీనా రాఘవ దంపతుల మానవత్వాన్ని ఎంపీడీవో గోవిందరావు, ఈవోఆర్డీ అశోక్, పంచాయతీ కార్యదర్శులు అభినందించారు.

చదువుతోపాటు సేవాభావం అలవర్చుకోవాలి

కల్లూరు, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతోపాటు సేవాభావం అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కుతుంబాక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెన్నూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 8 తేదీ వరకు విద్యార్థులు చెన్నూరులోనే ఉంటూ గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చటంతోపాటు, గ్రామస్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, మద్యపాన నిషేధం వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో మండల తెరాస అధ్యక్షులు పాలెపు రామారావు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సుమారు 100 మంది విద్యార్థులు ఎస్సీ కాలనీలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సంపసాల జయలక్ష్మి, అరిగెల వెంకటమ్మ, ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం నున్నాకృష్ణయ్య, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డీనేటర్ అథహర్‌అలీ, అధ్యాపకులు వీరభద్రం, శ్రీనివాసరావు, రామునాయక్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కుతుంబాక, పాలెపు


తిరువీధుల సేవా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా రామానుజస్వామి తిరువీధుల సేవ

తుంబూరు (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ధనుర్మాస మహోత్సవంలో భాగంగా తుంబూరు శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం రామానుజస్వామి తిరువీధుల సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ శ్రీరామానుజ సహస్రాబ్ది సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రంగాచార్యులు, తితిదే అధ్యాపక స్వామి పి. గిరిధరాచార్యులు, గ్రామ భక్త బృందం పాల్గొంది.

మెట్టాంజనేయస్వామి ఆలయంలో పూజలు

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని ఎన్‌టీఆర్‌నగర్ మెట్టాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి అభిషేకాలు, ఆకుపూజ, సింధూరంతో అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో వచ్చిన మొదటి మంగళవారం కావడంతో ప్రత్యేక పూజలు జరిపినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాడి రాము, మల్లూరు అంకంరాజు, చీపు సురేశ్, రామారావు, సాయిశ్రీపూజ, మధు పాల్గొన్నారు.

సత్తుపల్లి

17న ఆశా కార్యకర్తల సమ్మె

వేంసూరు, న్యూస్‌టుడే: ఈ నెల 17న ఆశా కార్యకర్తలు అఖిలభారత స్కీం వర్కర్ల సమ్మెలో పాల్గొంటారని, సీఐటీయూ, టీ-మాస్ మద్దతునిస్తున్నట్లు సీఐటీయూ మండల కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం వేంసూరులో నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, తెరాస ప్రభుత్వంలో కేసీఆర్ ఆశాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కార్మిక వర్గాలను కులాలు, మతాలవారీగా విభజించి హక్కులను కాలరాస్తుందని, కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తొలగించే ప్రత్యామ్నాయ శక్తిగా టీమాస్, తెలంగాణ ప్రజాసామాజిక ఫోరం ఉద్భవించిందన్నారు. కార్మికులు, స్కీం వర్కర్లు టీమాస్‌ను బలపరచాలని కోరారు. సమావేశంలో ఆశాకార్యకర్తల సంఘం బాధ్యులు అరుణ, స్వాతి, పుల్లమ్మ రాజ్యం, రాజేశ్వరి, మంగమ్మ, మేరీ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గొల్లగూడెంలో దుప్పట్లు పంపిణీ

గొల్లగూడెం(తల్లాడ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని గొల్లగూడెం, కిష్టాపురం గ్రామాల్లో తెరాస నాయకులు మంగళవారం వృద్ధులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తెరాస నాయకులు నారపోగు వెంకట్, దుండేటి కేశవరెడ్డి నూతన సంవత్సరంను పురస్కరించుకొని దుప్పట్లు పంపిణీ చేశారు. తెరాస ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇస్నేపల్లి అశోక్, ప్రేమానందం, శ్రీను, ప్రసాద్, కరుణాకర్‌రెడ్డి, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని, దైనందినిల ఆవిష్కరణ

కల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక కల్లూరు బాలికోన్నత పాఠశాలలో యూటీఎఫ్ కాలమానిని, దైనందినిని మండల అధ్యక్షులు శీలం వెంకటేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా జనవరి 3ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎస్.సతీశ్, ఉపాధ్యక్షులు మహేశ్, సుబాన్, చక్రవర్తి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



కల్లూరు: కాలమానిని, దైనందినిని ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

పెనుబల్లి, న్యూస్‌టుడే: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర దైనందిని, కాలమానిని మంగళవారం మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖధికారి ప్రభుదాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు వై.సుభాస్‌చంద్రబోస్, జిల్లా ఉపాధ్యక్షుడు వై.శ్రీనివాస్, కె.సురేశ్, డి.శ్రీని, జి.వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

తల్లాడ, న్యూస్‌టుడే: ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని తల్లాడ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజరు సీహెచ్ సతీశ్‌కుమార్, బ్యాంకు ఆర్డీవో మిద్దె కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఖాతాదారులకు, డ్వాక్రా మహిళలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి బ్యాంకు కాలమానిని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవింగ్స్ బ్యాంకు ఖాతాదారులకు బీమా నమోదు కార్యక్రమంతో రూ. 2లక్షల ప్రమాదబీమా పథకము ఉంటుందని తెలిపారు. డ్వాక్రా మహిళలు తీసుకున్న అప్పును సకాలంలో చెల్లిస్తే వడ్డీ తగ్గుతుందని వివరించారు. కార్యక్రమంలో వెంకటయ్య, రాంబాబు, తాళ్లూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆంగ్ల భాషణపై ఉచిత శిక్షణ

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో మంగళవారం రాత్రి విద్యార్థులకు ఆంగ్ల భాషణ (స్పోకెన్ ఇంగ్లిష్)పై ఉచిత శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నల్లగట్ల రమేశ్, లక్ష్మీప్రసన్న స్వేరోస్ మాట్లాడుతూ ఐపీఎస్ డైరెక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ ఇస్తున్నామని, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, సమాజంలో ఎలా మెలగాలి, పదో తరగతి పరీక్షల్లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యుడు డాక్టర్ కొలికిపోగు రామకృష్ణ పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు

బయ్యన్నగూడెం(పెనుబల్లి)న్యూస్‌టుడే: బయ్యన్నగూడెంలో శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం నీలాదేవి మేల్కొలుపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెల్లవారుఝాము 4:30గంటల సమయంలో గోపికలు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక అలంకారానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు కోటికన్యాదానం రంగాచార్యులు పాశురం వినిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ దొంతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఆలయంలో కొలువైన శ్రీ సత్యనారాయణస్వామి

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

వీఎం బంజర్(పెనుబల్లి) న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. వీఎం బంజర్ ఉన్నత పాఠశాలకు చెందిన క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కెఎస్ఎస్ఎస్ రాజు, టి.సురేశ్‌కుమార్‌లు రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయులకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్ మంగళవారం తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులు ఈ నెల 3న సావిత్రిబాయి పూలే 187వ జయంతి సందర్భంగా వరంగల్ అంబేడ్కర్ భవన్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రి ఆధ్వర్యంలో జరగబోయే కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకోనున్నారు.



కెఎస్ఎస్ రాజు



సురేశ్‌కుమార్

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

పెనుబల్లి, న్యూస్‌టుడే: పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ బిల్లుకై అఖిలపక్షాన్ని దిల్లీకి పంపించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కొలికపోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కేసీఆర్ మాదిగలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎస్సీ వర్గీకరణపై ప్రకటన చేయాలని లేని పక్షంలో మాదిగల విశ్వరూపం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తడికమళ్ల చిరంజీవి, మేకల సత్యనారాయణ, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, మరకాల శ్రీను, తేళ్లూరి ఆంజనేయులు తదితరులున్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

గంగారం (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని గంగారంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. గంగారం గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై ఆటో, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అర్జున్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడ్ని 108 వాహనంలో సత్తుపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంకు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యంకోసం ఖమ్మం తరలించారు.

గాయపడిన వ్యక్తి మృతి

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కిష్టారంలో కారు ఢీకొని గాయపడిన తొమండ్రు ముత్తయ్య(35) మృతి చెందినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరానికి చెందిన ముత్తయ్య సోమవారం రాత్రి పానెం వెంకటేశ్వరరావు రిక్షాపై వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముత్తయ్య ఖమ్మంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మీటర్ రీడింగ్, బిల్ కలెక్షన్ ఏజెంట్లను క్రమబద్ధీకరించాలి

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో 15 ఏళ్లుగా మీటర్‌రీడింగ్, బిల్ కలెక్షన్ ఏజెంట్లుగా పని చేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం డివిజన్ నాయకుడు డి.సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సత్తుపల్లిలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ లక్ష్య సాధనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, నిరంతరం విద్యుత్తు ఏర్పాటుకు అవుట్ సోర్సింగ్ కార్మికులను విలీనం చేసి ప్రత్యేక ఇంక్రిమెంట్లు ఏర్పాటు చేశారని, తమను మాత్రం గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు నెలకు రూ.4వేల నుండి రూ.5వేల వరకు వేతనం చెల్లిస్తున్నారని, తమను క్రమబద్ధీకరించడం లేదా శ్రమకు తగిన వేతనమైనా అందించాలన్నారు. ఈ సమావేశంలో కార్మికులు ముచుకుందరావు, జె.నాగేశ్వరరావు, ప్రసాదరెడ్డి, రాము పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు చేస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నేతాజీ రోడ్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం, దున్నేవాడికే భూమి కోసం, నాటి నైజామ్‌కు వ్యతిరేకంగా సీపీఐ పోరాడిందన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, శాఖ కార్యదర్శిగా దాచేపల్లి కల్యాణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల, పట్టణ కార్యదర్శులు డి.ఎన్.చారి, టి.యోబు, డి.పవన్, రవి, మారేశ్వరరావు, పుల్లమ్మ, మల్లయ్య, ఆదినారాయణ పాల్గొన్నారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఆదినారాయణ

నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా బైర్ల

కల్లూరు, న్యూస్‌టుడే: నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ (ఎన్‌సీసీ) అధ్యక్షుడిగా బైర్ల సుందర్‌రావు ఏకగ్రీవంగా మంగళవారం ఎంపికయ్యారు. స్థానిక మేజరు పంచాయతీలోని క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో ఎన్‌సీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల సత్యానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎంపిక సాగింది. ప్రధాన కార్యదర్శిగా జి.సుధాకర్‌రావు, గౌరవ అధ్యక్షులుగా తేళ్లూరి లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా కె.రాజాతోపాటు మరికొందరిని ఎంపిక చేశారు.



విద్యార్థుల దాతృత్వం అభినందనీయం

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల దాతృత్వం అభినందనీయమని దిశ జిల్లా కమిటీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పేర్కొన్నారు. మంగళవారం పెనుబల్లికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు సేకరించిన నిత్యావసర వస్తువులు, దుస్తులు, క్వింటా బియ్యం, తినుబండారాలు తదితరాలను స్థానిక ఆశ్రిత అనాథశరణాలయం నిర్వాహకులకు దయానంద్ చేతుల మీదుగా అందజేశారు.



విద్యార్థులతో కలిసి వితరణ అందజేస్తున్న దయానంద్ విజయకుమార్

ఎన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు గుర్తింపు ఉంది

పార్లమెంటులో ఎంపీ పొంగులేటి లిఖితపూర్వక ప్రశ్న

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: దేశంలో ఎన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు గుర్తింపు ఉంది.. గత రెండు దశాబ్దాల్లో దేశంలో వ్యవసాయ విద్య ఉన్నత స్థానం సాధించిందన్న విషయంలో వాస్తవం ఉందా అని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం పార్లమెంటులో లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. దీనికి రైతు సంక్షేమ శాఖామంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ సమాధానమిస్తూ దేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలల సంఖ్య గణనీయంగా పెరిగిందని, 60 విశ్వవిద్యాలయాలకు గుర్తింపు ఉందన్నారు. వ్యవసాయ విద్యను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక పరిశోధనలు చేయిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

అయిదేళ్లుగా.. నిరుపయోగం

★ పని చేయని జనరేటర్లు

★ ఉమ్మడి జిల్లాలో మూలుగుతున్న రూ.కోటికి పైగా నిధులు



తహసీల్దార్ కార్యాలయంలో ఐదేళ్లుగా నిరుపయోగంగా ఉన్న జనరేటర్

న్యూస్‌టుడే, బోనకల్లు

రాజుల సొమ్ము రాళ్లపాలు అన్న సామెతలా ప్రభుత్వ సొమ్ము మట్టిపాలు అన్నట్లు ఉంది రెవెన్యూ శాఖ తీరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని తహసీల్దార్ కార్యాలయాలకు విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకు 5 కేవీఏ జనరేటర్‌లు పెట్టారు. ప్రస్తుతం అన్ని ఆన్‌లైన్ అయినందున విద్యుత్ అంతరాయం కలిగినా పనులు ఆగకుండా ఉండేందుకు ఒక్కో తహసీల్దార్ కార్యాలయానికి సుమారు రూ. 2 లక్షలతో జనరేటర్ ఏర్పాటు చేశారు. వాటితో పాటు ఒక గది మొత్తం సీలింగ్ చేసి కంప్యూటర్లు పెట్టారు. ఇందుకు మరో రూ. లక్ష ఖర్చు అయి ఉంటుంది. జనరేటర్‌లో పోసేందుకు డీజిల్ మాత్రం ప్రభుత్వం ఇవ్వలేదు. వీటిని ఏర్పాటు చేసినపుడు కంపెనీ వాళ్లు బిగించి స్టార్ట్ చేసి వెళ్లిన తరువాత కొద్ది రోజులు వాడారు. ఆ తరువాత వాటిని వాడిన దాఖలాలు లేవు. వీటిని అమర్చి సుమారు ఐదేళ్లకు పైగా అవుతోంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు వాడిన పాపాన పోలేదు. ప్రస్తుతం వాటిని వాడదమన్నా పని చేయడం లేదు. జనరేటర్లు సరఫరా చేసిన కంపెనీ గ్యారెంటీ పీరియడ్ అయిపోవటంతో వాళ్లు రావడం లేదు. పని చేసినా ఈ జనరేటర్‌లు వాడాలంటే గంటకు లీటరుకుపైగా డీజిల్ ఖర్చు అవుతుంది. అంటే గంటకు రూ. 65 పైగా ఖర్చు అవుతుంది. రోజులో నాలుగు గంటలు వాడినా రూ. 250 అవుతుంది. వీటిని ఎవరు ఇవ్వాలి అనేదానిపై జనరేటర్‌లని వాడటమే మానేశారు. అవికాస్త తుప్పు పట్టిపోతున్నాయి. రాజుల సొమ్ము రాళ్లపాలైనట్లు ప్రభుత్వ సొమ్ము మట్టిపాలవుతోంది. రెండు జిల్లాలలో అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ఇదే పరిస్థితి. ఇప్పటికైనా వాటిని వినియోగించుకుంటే రూ. లక్షలు పెట్టి కొనుగోలు చేసిన జనరేటర్‌లు పని చేస్తాయి. విద్యుత్ లేకపోయినా పనులు నడుస్తాయి. ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయంలో అన్ని ఆన్‌లైన్ పనులు కావడం వల్ల విద్యుత్ లేకపోతే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోతున్నాయి.

జనరేటర్ పనిచేయడం లేదు: సుదర్శన్‌రావు, తహసీల్దార్

జనరేటర్ ప్రస్తుతం పని చేయడం లేదు. మరమ్మతులకు గురైంది. కంపెనీ వాళ్లు గ్యారెంటీ సమయం ముగిసిపోవడంతో వాటిని చూడటానికి రావటం లేదు. జనరేటర్ పెట్టిన సమయంలో కొద్ది రోజులు వాడాం. అప్పట్లో డీజిల్ సమస్యతో పెద్దగా వాడలేదు. అవసరం ఉన్నప్పుడు వాడాం. ఇప్పుడు వాడదామన్నా అవి పని చేయడం లేదు. జనరేటర్ లేకపోవడం వల్ల విద్యుత్ లేని సమయంలో ఇబ్బందిగానే ఉంటుంది.

రావికొండలరావుకు సన్మానం

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ నటుడు, రచయిత రావికొండలరావును మంగళవారం ఘనంగా సన్మానించారు. జిల్లాలోని వివిధ దేవాలయాలను సందర్శించిన ఆయన తిరుగు ప్రయాణంలో ఖమ్మంలో కొద్దిసేపు సేద తీరారు. ఈసందర్భంగా జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యాలయంలో నాయకులు ఈశ్వరప్రగడ హరిబాబు, బస్వరాజు ఉపేందర్‌రావు, విఎల్. నరసింహారావు, మాదిరాజు వెంకటేశ్వరరావులు రావికొండలరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వనం కృష్ణవేణి, నారపరాజు నాగేశ్వరరావు, మారంరాజు రాధాకృష్ణ, రామకృష్ణ, దశరథశర్మ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘ కార్యాలయంలో రావికొండలరావును సన్మానిస్తున్న సంఘం నాయకులు

24గంటల విద్యుత్తు సరఫరాను పరిశీలించిన ఎస్‌ఈ



రైతులతో మాట్లాడుతున్న ఎస్‌ఈ రమేశ్

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయానికి 24గంటల విద్యుత్తు సరఫరాను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ట్రాన్స్‌కో శాఖ ఎస్‌ఈ రమేశ్ ఖమ్మం గ్రామీణ మండలం గుదిమళ్లలో మంగళవారం పర్యటించారు. 24గంటల విద్యుత్తు సరఫరాలో ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా? విద్యుత్తు మోటార్లకు లోఓల్టేజీ సమస్యలు ఏమైనా వస్తున్నాయా? అని రైతుల నుంచి వివరాలు సేకరించారు. 24గంటలపాటు విద్యుత్తు నిరంతరం సరఫరా అవుతుందా? లేక మధ్యలో ఏమైనా సరఫరా నిలిచిపోతుందా? అని రైతుల అభిప్రాయాలను తీసుకున్నారు. అనంతరం ఎస్‌ఈ మాట్లాడుతూ రైతులు కూడా ప్రభుత్వానికి, అధికారులకు సహకరించి ఆటోస్టాటర్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు ఎప్పుడు అవసరం అనుకుంటే అపుడే తాము సాగు చేస్తున్న పంటలకు నీటిని అందించేందుకు మోటార్లను నడిపించుకోవచ్చన్నారు. ఆటోస్టాటర్లను రైతులు ఉపయోగించడం వల్ల భూగర్భజలాలు అడుగంటిపోతాయన్నారు. 24గంటల విద్యుత్తు సరఫరా సత్ఫలితాలు ఇస్తుందని ఎస్‌ఈ పేర్కొన్నారు. ఎస్‌ఈ వెంట డీఈఈలు రామారావు, జీరాలాల్, కృష్ణ, ఏడీఈ వెంకటేశ్వర్లు, ఏఈ సుధాకర్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ వేగవంతం కావాలి

నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్‌కే జోషీ

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: సాగునీటి పారుదల ప్రాజెక్టులకు భూ సేకరణ వేగవంతం చేయాలని, ఇప్పటి వరకు జిల్లాలకు విడుదల చేసిన నిధుల వ్యయం, చేపట్టిన భూ సేకరణ వివరాలు వెంటనే సమర్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎస్‌కే జోషి కలెక్టర్లకు సూచించారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణకు ఇప్పటి వరకు రూ. 4వేల కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. నేటి వరకు చేపట్టిన భూ సేకరణ, చేసిన ఖర్చు, వచ్చే మార్చి నాటికి కావాల్సిన నిధుల వివరాలపై నివేదిక పంపాలని సూచించారు. భూ సేకరణకు నిధుల కేటాయింపు, ఖర్చులకు సంబంధించిన వివరాలను నిర్దేశించిన పట్టికల్లో ఆయా అధికారులు తగు సమాచారాన్ని సమర్పించాలన్నారు. నిధుల కేటాయింపు, ఇతర జిల్లాలకు బదిలీ చేసిన నిధులు, జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టుల వివరాలు, సేకరించిన భూమి వివరాలు అందించాలన్నారు.

★ కలెక్టర్ లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సారెస్పీ, భక్తరామదాసు ప్రాజెక్టు భూ సేకరణ కోసం ప్రభుత్వం రూ. 123 కోట్లు విడుదల చేయగా రూ. 110 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎస్సారెస్పీకి సంబంధించి 910 ఎకరాలు, భక్తరామదాసు ప్రాజెక్టుకు సంబంధించి 123 ఎకరాలు సేకరించామన్నారు. ఇంకా 16 ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. చిన్న నీటి పారుదల శాఖకు సంబంధించి జాలిముడి, బుగ్గవాగు, ఎన్టీఆర్ కాలువకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తయిందని, ఇందుకు నిధులు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో ఎస్సారెస్పీ ఈఈ శ్రీనివాసరావు, భక్తరామదాసు ప్రాజెక్టు డీఈ రాందాసు, భూ సేకరణ విభాగం ఉప తహసీల్దార్ మీనన్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ లోకేశ్‌కుమార్

నేరాలు-ఘోరాలు

మహిళ ఆత్మహత్య

సూరయ్యబంజర్(పెనుబల్లి), న్యూస్‌టుడే: పెనుబల్లి మండలం సూరయ్యబంజర్‌లో కుటుంబ కలహాలతో వాంక్డోతు చిలకమ్మ(55)అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. సూరయ్య బంజర్‌కు చెందిన చిలకమ్మ ఉదయం 11 గంటల సమయంలో నారుమడికి పురుగుల మందు కొట్టాలని తీసుకొచ్చి ఆ మందు తాగింది. గమనించిన స్థానికులు, కుటుంబసభ్యులు వెంటనే పెనుబల్లి వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి భర్త, చిన్న కొడుకు గతంలోనే చనిపోయారు.

యువకుడిపై దాడి

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: పాత కక్షల నేపథ్యంలో ఓ యువకుడిపై కొందరు దాడి చేసిన సంఘటన నగరంలో చోటుచేసుకుంది. మూడో పట్టణ ఎస్సై శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. నగర శివారు టేకులపల్లికి చెందిన చందుపట్ల ఉమేష్‌కు అదే ప్రాంతానికి చెందిన అనిల్, నాగరాజు, సిద్దుకు మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈక్రమంలో ఉమేష్ సోమవారం రాత్రి పని మీద హైదరాబాద్ వెళ్తున్నాడు. జూబ్లీక్లబ్ పరిసరాల్లో పైముగ్గురితో పాటు మరో పదిమంది కలిసి బస్సును ఆపి ఉమేష్‌ను కిందకు దింపి దాడి చేశారు. సోమవారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వివాహితను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: సెల్ ఫోన్‌లో ఓ వివాహితకు అసభ్యకర సందేశాలు పంపుతూ వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తిని షీటీమ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ అంజలి తెలిపిన వివరాల ప్రకారం.. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న కవిరాజునగర్‌కు చెందిన దేవరకొండ నాగరాజు సరితా క్లీనిక్ సెంటర్‌లో ఓ వివాహిత సెల్ ఫోన్‌కు కొంత కాలంగా అసభ్యకర సందేశాలు పంపుతూ వేధిస్తున్నాడు. తనను ప్రేమించాలని ఇబ్బంది పెడుతూ ఫొటోలను ఫేస్‌బుక్‌లో ఇతరులకు పంపుతున్నాడు. దీంతో బాధిత మహిళ షీటీమ్‌ను ఆశ్రయించింది. నిఘా ఉంచిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం రెండో పట్టణ పోలీసులకు అప్పగించగా సీఐ రాజిరెడ్డి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: ఓ యువతి అదృశ్యమయిన సంఘటనపై ఖమ్మం గ్రామీణ ఠాణాలో మంగళవారం కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పోలేపల్లి పంచాయతీ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీకి చెందిన 17ఏళ్ల యువతి డిసెంబర్ 30న ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. ఇప్పటి వరకు తిరిగి రాలేదు. ఆ యువతి తల్లిదండ్రులు తమ బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. చివరకు మంగళవారం పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

కారు, ఆటో ఢీ

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: కారు, ఆటో ఎదురెదురుగా ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన ఖమ్మం-ఇల్లెందు ప్రధాన రహదారిలో రఘునాథపాలెం మండలం బూడిదంపాడు సమీపంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. ప్రత్యక్షసాక్షుల కథనం ప్రకారం.. ఇల్లెందు నుంచి ఖమ్మం వస్తున్న కారు, ఖమ్మం నుంచి ఇల్లెందు వైపు వెళ్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవరు తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. 100 కాల్‌కు అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి రఘునాథపాలెం పోలీసులు చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. దీనికి సంబంధించి ఫిర్యాదు అందకపోవడంతో పూర్తి వివరాలు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు.



కారు, ఆటో ఢీకొన్న ప్రమాద దృశ్యం



కాలిపోయిన మందులు



బావిలో పడేసిన ఔషధాలు



గడువు ఉన్న మందుల్నీ పడేశారిలా!

విలువైన మందులు.. నేలపాలు!

తల్లాడ, న్యూస్‌టుడే: ఆరోగ్య ఉపకేంద్రానికి వైద్యం కోసం వచ్చే రోగులకు పంపిణీ చేయాల్సిన మందులు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల నేలపాలు అయ్యాయి. తల్లాడ మండలం అన్నారుగూడెం ఆరోగ్య ఉపకేంద్రంలో రోగులకు పంపిణీ చేయాల్సిన ఇంజక్షన్లు, మందులను వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా పాడుపడిన బావిలో పడవేయడంతో పాటు, ఆవరణంలో కుప్పగా పోసి నిప్పు అంటించారు. విలువైన మందులు (మాత్రలు), ఇంజక్షన్లు, మందుసీసాలను వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా నేలపాలు చేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో సైతం ఆరోగ్య ఉపకేంద్రంలో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతోపాటు, సక్రమంగా విధులకు హాజరుకారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పడేసిన మందుల్లో గడువు ఉన్నవీ ఉన్నాయి. విలువైన మందులను వృథా చేస్తూ... విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

కారు బోల్తా: మహిళ దుర్మరణం

కల్లూరు, ఎ.కొండూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా విజయవాడ వెళ్లి వస్తున్న ఆ కుటుంబంలో రోడ్డు ప్రమాదం తీరని విషాదాన్ని నింపింది. కల్లూరుకు చెందిన మిట్టపల్లి రామకృష్ణ, అరుణ తన కుటుంబంతో విజయవాడలోని కనుకదుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కృష్ణాజిల్లా ఎ.కొండూరు మండలం జీళ్లకుంట సమీపంలో మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి వీరి కారు అదుపుతప్పింది. చెట్టుకు ఢీకొని అనంతరం నాలుగు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదం సమయంలో మిట్టపల్లి అరుణ(30) కారు వెనుక భాగంలో కూర్చొని ఉంది. భర్త, ఇద్దరు కుమార్తెలు సీటు బెల్టు పెట్టుకొని ముందు భాగంలో కూర్చోవడంతో ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకుని వారు సురక్షితంగా బయటపడ్డారు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో ప్రమాదం చోటు చేసుకోగా తొలుత రామకృష్ణ స్పృహ కోల్పోయారు. కొన్ని నిముషాల అనంతరం పిల్లల ఏడుపుతో స్పృహ వచ్చి కార్ అద్దం పగలగొట్టి చిన్నారులు సాయి లిఖిత, జిషితను బయటకు తీశాడు. 108కు ఫోన్‌చేసినా స్పందన లభించలేదు. భార్యను బయటకు తీసే పరిస్థితి లేకపోవటం, రాత్రి కావడం, ఆప్రాంతంలో మలుపు ఉండటంతో బోల్తాపడిన వాహనం రోడ్డుమీద వెళ్లే వారికి కనిపించక వాహనాలు ఆపలేదు. కల్లూరులోని మిత్రులకు రామకృష్ణ ఫోన్‌చేయడంతో వారు అడ్రస్ కనుక్కొన్ని అక్కడికి వచ్చి తలకు తీవ్ర గాయమైన అరుణను ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె ఆసుపత్రిలో మృతిచెందింది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎ.కొండూరులో పోలీసులు కేసు నమోదుచేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహం మంగళవారం కల్లూరుకు చేరుకోవటంతో అంత్యక్రియలు నిర్వహించారు. చిన్నారులు సాయి లిఖిత రెండో తరగతి చదువుతుండగా జిషితకు మూడేళ్లు. తల్లి చనిపోయిన విషయమూ తెలియని జిషిత అటూ ఇటూ తిరుగుతుండగా రామకృష్ణ ఇంటికి వచ్చిన బంధువులు ఆ చిన్నారిని చూసి కన్నీటి పర్యంతం అయ్యారు.



ప్రమాద స్థలంలో దెబ్బతిన్న కారు



అరుణ మృతదేహం

రోడ్డు ప్రమాదంలో యువకుడు..

ఖమ్మంనేరవిభాగం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. రెండో పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. బస్టాండ్ కాంప్లెక్స్‌లోని తెలంగాణ మెడికల్ షాపులో పని చేస్తున్న అభిరామ్(22) ద్విచక్రవాహనంపై సోమవారం అర్ధరాత్రి మయూరిసెంటర్ నుంచి మామిళ్లగూడెం వైపు వెళ్తున్నాడు. ఈ సమయంలో ఆర్అండ్‌బి అతిథి గృహం పరిసరాల్లో గోడను ఢీకొట్టాడు. దీంతో తీవ్రగాయాలపాలైన అభిరామ్ అక్కడికక్కడే మత్యువాత పడ్డాడు. దుకాణ యజమాని రాజేష్ పోలీసులకు సమాచారం అందించారు. కాగా అభిరామ్ మూడు నెలల క్రితం దుకాణంలో గుమాస్తాగా చేరాడు. తనకు ఎవరూ లేరని.. గుమాస్తాగా పని చేస్తానని చెప్పి పనిలో చేరినట్లు యజమాని తెలిపారు. ప్రమాద సంఘటన స్థలాన్ని సందర్శించిన సీఐ రాజిరెడ్డి ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు. మృతుని కుటుంబ వివరాల కోసం విచారిస్తున్నామని వెల్లడించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు వివరించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

చంద్రుగొండ, న్యూస్‌టుడే: మండలంలోని పోకలగూడెం గ్రామంలో బాదవత్ భద్రు(50) విద్యుదాఘాతంతో మృతిచెందాడు. పోకలగూడెం మండలం వంకనెంబర్ చెరువు సమీపంలోని రాతిగుట్టల వద్ద ఉన్న అటవీప్రాంతంలో అడవి జంతువుల వేటకు అమర్చిన వైరు తగిలి భద్రు మృతిచెందాడని చంద్రుగొండ ఎస్ఐ కడారి ప్రసాద్ తెలిపారు. గ్రామానికి చెందిన బానోత్ భద్రు, బానోత్ గంజా, గుగులోత్ హనుమాలు అడవి జంతువుల వేటకు తీగలు అమర్చారని, అవి తగిలి తన తండ్రి మరణించాడని భద్రు కుమారుడు బాదవత్ లక్ష్మా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా భద్రు మృతిపై గ్రామస్థులు మరో కథనం చెబుతున్నారు. మృతుడు భద్రుతోపాటు బానోత్ భద్రు, బానోత్ గంజా, గుగులోత్ హనుమా కలిసి అడవి జంతువులను వేటాడేందుకు అడవికి వెళ్లి విద్యుత్తు తీగలు అమిర్చ పడుకునానరని, భద్రు నిద్రలో లేచి విద్యుత్తు వైర్లు ఉన్న దిశగా వెళ్లడంతో అవి తగిలి మృతిచెందాడని పేర్కొంటున్నారు. ఇంత జరుగుతున్నా అటవీ శాఖాధికారులు విచారణ చేపట్టేందుకు ఆ ప్రాంతానికి రాకపోవడం కొసమెరుపు.

అగ్ని ప్రమాదంలో..

కూసుమంచి, న్యూస్‌టుడే: రెండు దశాబ్దాల క్రితం ఒంటరిగా వచ్చింది. ఓ పూరింట్లో నివాసం ఉంది. వంట చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఐల పొంగు భద్రమ్మ(55) మంగళవారం మృతిచెందింది. ఈ దుర్ఘటన మండలంలోని తురకగూడెంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కూలి పనులకు వెళ్తూ జీవనం గడుపుతున్న ఈమె ఇటీవల మతిస్థిమితం కోల్పోయి ప్రవర్తిస్తోంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం వంట చేస్తుండగా ఆమె చీరకు నిప్పంటుంది. ఆమె కేకలు వేయడంతో స్థానికులు వెళ్లి మంటలను ఆర్పేశారు. గాయాన్ని గమనించలేకపోయారు. సాయంత్రం ఇంట్లో ఆమె మృతి చెంది ఉండగా గుర్తించారు. గ్రామస్థులు ఈమె మృతదేహానికి మంగళవారం రాత్రి ఖననం చేశారు.



భద్రమ్మ మృతదేహం

అన్ని మతాలవారు అన్నదమ్ముల్లా మెలగాలి


ఏఎస్పీ సునీల్‌దత్

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భద్రాచలంలోని అన్ని మతాల, అన్ని కులాల ప్రజలు అన్నదమ్ముల్లా మెలగాలని భద్రాచలం ఏఎస్పీ సునీల్‌దత్ అన్నారు. పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయంలో అన్ని మతాల పెద్దలతో, కమిటీలతో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ నెల మొదటి వారంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. అన్ని మతాల కమిటీల వారు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. పట్టణం శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు, ఎస్సై కరుణాకర్ పట్టణంలోని అన్ని మతాల కమిటీ అభ్యర్థులు హాజరయ్యారు.

★ గిరిజన మహిళలను పరిమర్శించిన ఏఎస్పీ: ఛత్తీస్‌గఢ్‌కు చెందిన గిరిజన మహిళ అనారోగ్యంతో భద్రాచలంలో వైద్యం పొందుతున్న క్రమంలో గుర్తించిన ఏఎస్పీ సునీల్‌దత్ ఆమెను మంగళవారం పరామర్శించారు. ఆమెకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సీఐ శ్రీనివాసులు, ఎస్సై కరుణాకర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ సునీల్‌దత్





ఈనాడు, హైదరాబాద్

నగరంలో పండ్ల వినియోగం భారీగా పెరుగుతోంది. టోకునే కాకుండా చిల్లరగానూ ఎక్కువ మంది కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు ఎక్కడో ఒక చోట వీటి స్టాళ్లు కన్పిస్తే.. నేడు ఏ గల్లీలో చూసినా పండ్లు విక్రయించే చిల్లర వ్యాపారులు కనిపిస్తున్నారు. ఆరోగ్యంపై స్పృహ పెరగడం వీటి అమ్మకాలు ఊపందుకోవడానికి ఒక కారణం.

దేశవాళితో పాటు విదేశీ రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇవి ఒకప్పుడు పెద్దపెద్ద వాణిజ్య కేంద్రాల్లో కన్పించేవి. ప్రస్తుతం వాటిని దాటి ఇళ్ల ముంగిట తోపుడు బండ్లపైనా దర్శన మిస్తున్నాయి. గతంతో పోల్చితే ధరలు దిగి రావడం ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.





ఆరోగ్య 'ఫలం' ప్రాప్తిరస్తు

✦ విదేశీ పండ్లపై నగర వాసుల మక్కువ ✦ వాణిజ్య కేంద్రాలను దాటి తోపుడు బండ్లపైనా అమ్మకాలు

ఖమ్మం వ్యవసాయం, న్యూస్‌టుడే

అవిభాజ్య ఖమ్మం జిల్లాలో విదేశీ ఫలాలకు క్రమేణా డిమాండ్ పెరుగుతోంది. ఇక్కడి పండ్లను రసాయనాలతో మాగబెడుతున్నారనే ప్రచారం ఇటీవల కాలంలో ఎక్కువ కావటంతో చాలా మంది ఇతర దేశాల నుంచి వస్తున్న పండ్లను కొనుగోలు చేయటానికి ఆసక్తి చూపుతున్నారు. ఒక్క ఖమ్మం నగరానికి అన్ని రకాల స్వదేశీ, విదేశీ పండ్లు కలిపి రెండు టన్నుల వరకు దిగుమతి అవుతున్నట్లు పండ్ల వ్యాపారులు చెబుతున్నారు. ఇక్కడికి దిగుమతి అయిన తర్వాత నగరంతో ఎక్కువ వినయోగం కావటంతో పాటు ఉమ్మడి జిల్లాల్లోని పలు పట్టణాలకు కూడా ఇక్కడి నుంచే ఎక్కువగా సరఫరా చేస్తున్నారు.

విదేశీ పండ్లపై ఎక్కువ ఆసక్తి

జ్వరాల బారిన పడిన అనేక మందికి ప్లేట్‌లెట్స్ సంఖ్య గణనీయంగా పడిపోవటంతో చాలా వైద్యులు కివీస్ పండ్లను తినాలని రోగులకు సలహాలు ఇస్తున్నారు. ఫలితాలు ఆశించిన మేరకు ఉంటున్నాయని వీటిపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. మూడేళ్ల క్రితం ఖమ్మం నగరానికి ఇవి రోజుకు రెండు లేదా మూడు పెట్టెలు మాత్రమే వచ్చేవి. ఇప్పుడు రోజుకు 6నుంచి 10వరకు పెట్టెలు వస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 15వరకు దిగుమతి అవుతున్నాయి. ప్రతి సూపర్ బజారులలో ఇవి అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్య సిరిని ఇచ్చే వీటి ఖరీదు ఎక్కువైనప్పటికీ తినటానికి వినియోగదారులకు మక్కువ చూపుతున్నారు.

ఆస్ట్రేలియా సంత్రాలు కూడా రోజుకు 10పెట్టెల వరకు దిగుమతి చేసుకుంటున్నారు. ఒక్కో పెట్టెలో 30నుంచి 60వరకు ఉంటాయి. అదే విధంగా అమెరికా యాపిల్‌పై కూడా ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఇవి ప్రధానంగా యూరోపియన్ దేశాల నుంచి వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. ఒక్కో ఫలం ఖరీదు రూ.80ల నుంచి రూ.100ల వరకు ఉంటుంది. ఇవి కూడా రోజుకు రెండు పెట్టెల వరకు వస్తున్నాయి. మణుగూరు, కొత్తగూడెం ప్రాంతాల్లో ఎక్కువ మంది వినియోగదారులు వీటిని ఇష్టపడుతున్నారు. అంజీర్, కాబూలీ అనార్‌లు అఫ్గానిస్తాన్ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. కిమియా డేట్స్, ఇతర ఖర్జూరపు పండ్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఇవి అత్యంత ఖరీదైనప్పటికీ చాలా మంది వీటిని తినటానికి ఇష్టపడుతున్నారు. డ్రాగన్ పండ్లు, గ్రీన్ యాపిల్ పండ్లు కూడా మార్కెట్‌కు వస్తున్నాయి.

మార్కెట్‌ను ముంచెత్తుతున్న యాపిల్‌బేర్

థాయ్‌లాండ్‌కు చెందిన యాపిల్‌బేర్ ఇప్పుడు ఖమ్మం మార్కెట్‌ను ముంచెత్తుతోంది. ఖమ్మం అర్బన్ మండలంతో పాటు పలు మండలాల్లో ప్రయోగాత్మకంగా రైతులు ఈపంటను సాగు చేసి అధిక దిగుబడులు సాధించారు. ఇప్పుడు పంట చేతి కొచ్చింది. ఎక్కడ చూసినా ఇవే ఎక్కువగా కన్పిస్తున్నాయి. రైతుల దగ్గర కిలో రూ.20లకు కొనుగోలు చేసి ఇక్కడ మాత్రం రూ.60ల నుంచి రూ.80ల వరకు విక్రయిస్తున్నారు. నాగ్‌పూర్ సంత్రాలు కూడా ఇప్పుడిప్పుడే పెరుగుతున్నాయి. జనవరి మార్చి నెలల్లో ఇవి జిల్లాకు భారీగా దిగుమతి చేసుకుంటారు. ప్రస్తుతం వారానికో లారీ సరకు వస్తుంది. సీజన్‌లో మాత్రం రోజుకు రెండు లారీల సరకు వస్తుంది. సిమ్లా యాపిల్, మహారాజా యాపిల్ కూడా ఇక్కడకు దిగుమతి అవుతున్నాయి. అశ్వారావుపేట, కడప ప్రాంతాల నుంచి అరటి పండ్లు దిగుమతి చేసుకుంటున్నారు. గతంలో గెలల్లో వచ్చే ఇవి ప్రస్తుతం పెట్టెల్లో సరఫరా చేస్తున్నారు. రోజుకు రెండు లారీల సరకు వస్తోంది. కొత్తగూడెం ప్రాంతానికి మరో రెండు లారీల సరకు వస్తుంది. ద్రాక్ష పండ్లు షోలాపూర్ నుంచి బెంగళూరు నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ప్రతి రోజు కూడా వివిధ రకాల పండ్లు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. స్వదేశీ ఫలాల విషయంలో ఉన్న రసాయనాల వినియోగం ప్రచారం వల్ల కొంత మంది వీటిని తినటానికి ఎక్కువ ఆసక్తి చూపటం లేరు.

ఎక్కడ నుంచి వస్తున్నాయంటే..

చైతన్యపురి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అతి పెద్దదైన గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ విదేశీ పండ్లకు పెట్టింది పేరు. నెదర్‌లాండ్స్ యూఎస్, చైనా, కెనడా, ఆస్ట్రేలియాలకు చెందిన వివిధ రకాలను ఇక్కడ హోల్‌సేల్ ధరలకు కొనుగోలు చేసి రిటైల్ వ్యాపారులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు.



● **గ్రీన్ ఆపిల్..** దీనికి ఇటీవల ఆదరణ పెరిగింది. నెదర్‌లాండ్స్, కెనడా, చైనా నుంచి ఇక్కడి హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. నెలకు 10 వేల పెట్టెలు ఇక్కడికి దిగుమతి చేసుకుంటున్నారు. సిమ్లా నుంచి కూడా గ్రీన్ ఆపిల్ వస్తుంది



● **ఆపిల్..** ప్రధానంగా కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌ల నుంచి ఎక్కువగా వచ్చే ఆపిల్‌తో పాటు యూఎస్, చైనాకు చెందినవి కూడా ఇక్కడ లభ్యమవుతున్నాయి. స్వదేశీ, విదేశీ రకాల ధరల్లో కొంత వ్యత్యాసం ఉంటుంది. కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లకు చెందిన ఆపిల్ పెట్టె (60-100 పండ్లు) సీజన్‌లో ధర రూ.1200 నుంచి 2వేల వరకు ఉంటే విదేశీ రకాల పెట్టె రూ.3వేల వరకు అమ్ముడుపోతోంది.



● **కివి..** యూఎస్, కెనడా, నెదర్‌లాండ్స్ ప్రాంతాల నుంచి వచ్చే కివి పండ్లకు గిరాకీ బాగా ఉంటోంది. 15 కిలోల పెట్టె ధర రూ.1000 వరకు పలుకుతోంది.



● **పియర్స్‌లో ఆకుపచ్చ, ఎరుపు రకాలు..** వీటిలో విదేశీ రకం కెనడా నుంచి దిగుమతి అవుతున్నాయి. స్వదేశీ రకం సిమ్లా నుంచి ఎక్కువగా వస్తున్నాయి. ఆకుపచ్చ, ఎరుపు రకాల్లో ఇవి ఆకట్టుకుంటున్నాయి. ఈ రెండింటికి ఆదరణ ఉంది. 32 పండ్లు ఉండే పెట్టె విదేశీ రకం అయితే రూ.2వేలు, స్వదేశీ రకం రూ.15 వందల వరకు అమ్ముడుపోతున్నాయి.



● **సంత్రాలు..** *కెనడా, చైనా, నెదర్‌లాండ్స్ నుంచి వస్తున్నాయి. ఈ రకాలు ఎక్కువగా జూస్‌కు వినియోగిస్తారు. విదేశీ కావడంతో ధర ఎక్కువే 10 కిలోల పెట్టె ధర రూ.2వేల వరకు ఉంది. దేశవాళి రకాలు మహారాష్ట్ర, కర్నాటక నుంచి వస్తాయి. ధర విదేశీ రకంతో పోలిస్తే సగాని కంటే తక్కువే.*



పోషకాలు.. ఔషధ గుణాల సమ్మేళనం...

ప్రతి పండు పోషకాల సమ్మేళనమే. ఆయా సీజన్‌లో వచ్చే ఫలాలను తినడం ఎంతో మేలని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల పండ్లు రోగాలను నయం చేస్తాయి. అధిక రక్తపోటు, అల్జీమర్స్ లాంటి జబ్బులకు ఔషధాలుగా పనిచేస్తాయని చెబుతున్నారు.



● విటమిన్ సి, కె, రకరకాల పోషకాలతో నిండిన దానిమ్మ, జామ వంటి సీజనల్ పండ్లు శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

● జామపండులోని పీచు పదార్థం వల్ల మలబద్ధకం ఉత్పన్నం కాదు. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది. ఇది శరీర బరువును నియంత్రిస్తుంది. ఈ పండును తీసుకోవడం కడుపు నిండిన భావన కలుగుతుంది. సరైన పోషకాలు అందుతాయి. దీంతో ఇతర ఆహారం తక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య తగ్గుతుంది. ఏ విటమిన్ ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



● దానిమ్మలో పొటాషియం, ఏ, సి, బి6 విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రొమ్ము, ప్రొస్టేట్ ఇతర కేన్సర్లు రాకుండా నివారిస్తాయి. గర్భిణులు దానిమ్మ పండ్లు తీసుకుంటే శిశువు ఎదుగుదలకు ఉపకరిస్తుంది. కాలేయ సమస్యలు నివారిస్తుంది. దానిమ్మ వివిధ రకాల అలెర్జీలను నియంత్రణలో ఉంచుతుంది.

● నేరేడు పండులో కాల్షియం, ఐరన్, పొటాషియం, విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వ్యాధి నిరోధక శక్తి పెంచడటంతోపాటు కళ్లు, చర్మ సౌందర్యానికి మంచివి. శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెంచడానికి ఇవి దోహదం చేస్తాయని అధ్యయనంలో తేలింది. అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి నేరేడు పండ్లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

● బొప్పాయిలో ఉండే పీచు పదార్థం చెడు కొలెస్ట్రాల్‌తో పాటు పెద్దపేగు కేన్సర్ ముప్పును తప్పిస్తుంది. వీటిలో సి, ఎ విటమిన్లు ఉంటాయి. ఇందులో ఉండే బీటా కెరోటిన్ వ్యాధి నిరోధక శక్తిని ఇనుమడింపజేస్తుంది. కంటి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.

● అన్ని ఫలాల కంటే చౌక అరటి పండు. దీనిలో తక్షణం శక్తిని ఇచ్చే గుణం ఉంటుంది. కాలంతో పని లేకుండా అన్ని సీజన్లలో ఇవి దొరుకుతాయి. యాంటీ ఆక్సిడెంట్లుతోపాటు విటమిన్లు, మినరల్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల అరటి పండులో 90 కాలరీల శక్తి, 10 గ్రాముల పీచు, 12 గ్రాముల చక్కెర లభిస్తుంది. జీవక్రియలకు ఉపయోగపడే పోషకాలతోపాటు కాల్షియం, ఐరన్ ఉంటుంది. రక్తపోటును నియంత్రించి గుండె పనితీరును మెరుగు పరుస్తుంది.

ఆసక్తి పెరిగింది..

- క్రాంతి ప్రభాత్‌రెడ్డి, విదేశీ పండ్ల హోల్‌సేల్ వ్యాపారి



గతంతో పోల్చితే ప్రతి రోజు ఏదో ఒక పండు తినాలనే ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆపిల్, కివి, పియర్స్‌తో పాటు మరిన్ని విదేశీ రకాల వైపు మొగ్గు చూపుతున్నారు. మందులకు పెట్టే ఖర్చుకంటే విటమిన్లు ఇచ్చే పండు తింటే మేలనే తపనతో కొనడానికి వినియోగదారులు వెనకాడడం లేదు. ముఖ్యంగా పిల్లలకు నిత్యం పండ్లు తినిపిస్తున్నారు.

అన్ని రకాలు కొంటున్నారు...

- సయ్యద్ అఫ్సర్, హోల్‌సేల్ వ్యాపారి



స్వదేశీ, విదేశీ రకాలు కొంటున్నారు. సీజన్‌లో ధరలు కొంత తక్కువగా ఉండటంతో ఎక్కువగా కొంటారు. మిగతా రోజుల్లో కొంత డిమాండ్ తక్కువే. అధిక ధరల వల్ల తక్కువగా కొంటారు. గతంతో పోలిస్తే దేశవాళి రకాలైన ఆపిల్, బత్తాయి, జామ, సంత్రా, దానిమ్మ ఇలా ఏదో ఒకటి ఇంటిల్లిపాదీ తింటున్నారు. దీంతో పండ్లకు ఇటీవల ఆదరణ ఎక్కువైంది.

విదేశీ పండ్లలో.. పోషకాలు భలే...

● **కివి:** *ద్రాక్షలాగానే ఇది తీగకు వేలాడే పంట. పులుపు తీపి కలిగిన రుచి ఉంటుంది. విటమిన్ సి, కె, ఇ అధికంగా ఉంటాయి. ఔషధ గుణం సంపన్నం.*

● **ప్లమ్:** *చూడటానికి చిన్న ఆపిల్, చిన్న సైజు టమాటాలా కనిపిస్తుంది. పెద్ద రేగు పండు సైజులో ఉంటుంది. ఇందులో క్యాల్షియం, సి, బి విటమిన్లు, మెగ్నీషియంతోపాటు ఇతర పోషకాలు ఈ పండులో మెండుగా ఉంటాయి. ఫైబర్ వల్ల జీర్ణశక్తి పెంచుతుంది.*

● **డ్రాగన్:** *క్యాబేజీ సైజులో పైకి గులాబి రంగులో ఉండే ఈ పండుకు దళసరి తొక్క ఉంటుంది. లోపల ఎక్కువగా తెలుపు, కొన్ని ఎరుపు రంగులో కనిపిస్తాయి. చిన్న గింజలు ఉంటాయి. విటమిన్ సి, ఫాస్పరస్, కాల్షియం, ఫైబర్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. వ్యాధి నిరోధక శక్తితోపాటు కేన్సర్లను నియంత్రిస్తుంది.*

● **చెర్రీ:** *ఇవి నగరానికి అధికంగా దిగుమతి అవుతుంటాయి. ఇందులో కార్బొహైడ్రేట్లు, షుగర్స్, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి.*

● **స్ట్రాబెర్రీ:** *విదేశాలతోపాటు మన వద్ద కూడా ఇది పండుతుంది. ఇందులోనూ విటమిన్ సి, కాల్షియం అధిక స్థాయిలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి.*

మైనపు పూత, కార్బైడ్‌లతో జాగ్రత్త...

చాలా విదేశీ పండ్లను విదేశాల నుంచి రప్పిస్తున్నారు. ఆపిల్‌ను పలు దేశాల నుంచి నేరుగా ముంబయి నౌకాశ్రయానికి దిగుమతి చేస్తున్నారు. అక్కడ శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసి దేశంలోని ఇతర నగరాలకు పంపుతున్నారు. అమెరికా నుంచి ఆపిల్స్ హైదరాబాద్ మార్కెట్‌కు రావాలంటే తక్కువలో తక్కువ 40 రోజులు పడుతుంది. ఈ నేపథ్యంలో తాజాదనం కాపాడడానికి మైనం(వ్యాక్స్) పూత పూస్తున్నారు. ఇది మరీ ఎక్కువైతే అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తొక్క తీయకుండా నేరుగా తినే ఏ పండ్లు అయినా సరే బాగా శుభ్రం చేసిన తర్వాత తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. నల్లా నుంచి ధారగా పడుతున్న నీటి కింద ఉంచి బాగా కడిగితే మైనపు పూతతోపాటు రసాయన అవశేషాలు లేకుండా చేసుకోవచ్చు. విదేశాల నుంచి వస్తున్న పండ్లను కొని తినాలంటే దుకాణం నుంచి తెచ్చాక తినే వరకు చాలా భద్రంగా కాపాడాలి. 2 డిగ్రీల ఉష్ణోగ్రత లోపు నిల్వ చేయాలి. ఏ మాత్రం ఆలస్యమైనా వాటిపై ఉన్న మైనపు పూత కరిగి త్వరగా పాడయ్యేందుకు ఆస్కారం ఉంది. మామిడి పండ్ల సీజన్‌లో వాటిని ఎక్కువగా మగ్గించడానికి కార్బైడ్ వినియోగిస్తుంటారు. శరీర అవయవాలను ఇది తీవ్రంగా దెబ్బ తీస్తుంది. అయితే ప్రస్తుత రకాల్లో దీనిని వినియోగించడం తక్కువ. మైనపు పూత విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి.

ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి...

● *పండ్లలో సహజంగానే ఫ్యాట్, సోడియం, కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ అసలు ఉండదు. అతి ప్రధానమైన పోషకాలు లభిస్తాయి. వివిధ రోగాలతో బాధపడే వారికి పండ్లు తినాలని వైద్యులు సూచిస్తుంటారు.*

● *అరటి పండ్లు, కమలాల్లో పొటాషియం అధిక స్థాయిలో లభ్యమవుతుంది. ఇది ఎక్కువగా ఉన్నవి తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.*

● *పండ్లలోని పీచు పదార్థాల వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ప్రమాణాలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె జబ్బుల బారిన పడే ముప్పు తగ్గుతుంది. జీర్ణక్రియకు సహాయపడి మలబద్ధకం రాదు.*

● *సి విటమిన్ శరీరంలోని కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. గాయాలు తొందరగా మానేలా చేస్తుంది. దంతాలను, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.*

గడ్డిఅన్నారం మార్కెట్ కళకళ...

గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌కు వివిధ రాష్ట్రాల నుంచి రకరకాల పండ్లు విక్రయానికి తేవడంతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విరివిగా వస్తాయి. ఆపిల్, బత్తాయి, సంత్రా, దానిమ్మ, జామ, సపోట, పైనాపిల్, ద్రాక్ష దిగుమతి అవుతున్నాయి. మహారాజ రకం ఆపిల్‌పై ఎక్కువ మంది ఆసక్తి చూపుతుంటారు. దానిమ్మలో గణేష్, బేదా రెండు రకాలు వినియోగదారులను ఆకట్టుకుంటాయి. ఇప్పుడిప్పుడే ద్రాక్ష పంట చేతికందడంతో మార్కెట్‌కు వస్తోంది. గింజ లేని ద్రాక్షకు మంచి డిమాండ్ ఉంది. ఇది హోల్‌సేల్ కావడంతో వినియోగదారులకు నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం ఇక్కడ లేదు. నలుగురు కలిసి వారికి కావాల్సిన పండ్ల రకాలు ఒకటి రెండు పెట్టెల చొప్పున కొనుగోలు చేసుకుని విడివిడిగా పంచుకుంటారు.



అలర్జీలు ఉంటే.. 'అవి' తినొద్దు

-డాక్టర్ రమణప్రసాద్, శ్వాసకోశ వ్యాధి నిపుణులు, కిమ్స్



సాధారణ జలుబు నుంచి కాపాడుకోవడానికి నిమ్మజాతి పండ్లు నిమ్మకాయ, బత్తాయి, ఆరెంజ్, ఉసిరి కాయ మంచిది. వీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది. తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటీస్, అలర్జిక్ బ్రాంకైటిస్, ఆస్తమా ఉన్నవారు వీటిని తీసుకుంటే మాత్రం కొందరిలో సమస్య పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి శ్వాసకోశ అలర్జీలు ఉన్నవాళ్లు ఈ రకాల పండ్లకు దూరంగా ఉండటమే మంచిది. కొందరు అప్పటి వరకు మంచిగా ఉన్నా సరే... ఈ రకాల పండ్లు తిన్నా, జ్యూస్ తాగినా.. కొంత సేపటికి ఒక్కసారిగా గొంతులో నస, దగ్గు, జలుబు, ముక్కు కారడం తదితర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇలాంటి వారు వాటి జోలికి వెళ్లకుండా ఉండటమే మేలు. సీతాఫలం కూడా ఆస్తమా ఉన్నవారిలో సమస్యను ఎక్కువ చేస్తుంది. సాధారణంగా ఆపిల్, బొప్పాయి, సపోటా, దానిమ్మ పండ్లు అలర్జీలకు గురి చేయవు. ఇవి తినవచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో పండ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా శుభ్రంగా కడిగి తీసుకోవాలి. సిట్రస్ అధికంగా ఉండే వాటిని ఖాళీ కడుపుతో తింటే ఎసిడిటీ పెరిగి ఆస్తమా తీవ్రతకు కారణమవుతుంది. బెర్రీ పండ్లు కూడా అలర్జీలకు కారణమవుతాయి.

కిడ్నీ రోగులు వీటికి దూరంగా ఉండాల్సిందే..

-డాక్టర్ శ్రీభూషణ్‌రాజు, సీనియర్ నెఫ్రాలజిస్టు, నిమ్స్



కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ఆపిల్, బొప్పాయి తప్ప అన్ని రకాల పండ్లకు దూరంగా ఉండటమే మేలు. ఎందుకంటే పండ్లలో పొటాషియం శాతం ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తుల్లో ఇది అవసరం. అదే కిడ్నీ వ్యాధి ఉన్నవారిలో పొటాషియంను మూత్రపిండాలు వడ పోయలేవు. ఫలితంగా రక్తంలో పేరుకు పోతుంది. దీంతో గుండె పనితీరుపై ప్రభావం పడుతుంది. పుచ్చకాయ, దానిమ్మ, అరటి, మామిడి పండ్లు, సపోటాల్లో ఎక్కువగా పొటాషియం ఉంటుంది. వీటికి దూరంగా ఉండాలి. అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఎక్కువ పండ్లు తీసుకోవాలి. కాల్షియం, పొటాషియం ఉన్నవి తీసుకోవడం వల్ల రక్త నాళాలు బాగా పనిచేస్తాయి. 5-10 శాతం బీపీ తగ్గించుకోవచ్చు. నిత్యం వ్యాయామం, పండ్లు తీసుకోవడం వల్ల బీపీని నియంత్రణలో పెట్టుకోవచ్చు. మధుమేహం ఉన్నవాళ్లు అన్ని రకాల పండ్లు మితంగా తినొచ్చు. అయితే భోజనంతో పాటు తినకూడదు. భోజనంలో చాలా కేలరీలు ఉంటాయి. శరీరంలో సుగర్ స్థాయి పెంచుతాయి. స్నాక్స్, అల్పాహారం సమయంలో వీటిని తీసుకోవాలి. ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోకూడదు.

హాయ్ బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!



ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్
Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది
- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.

కథ



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.

'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?




- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

జవాబులు: **స్కూల్ సవాల్:** 1. జాన్ లోగీ బెయిర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే **నీడేది:** 2 **సబ్జెక్ట్ ల్యాబ్- గణితం:** 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

'గ్యాస్' మంటలు

● అధిక ధరలు వెచ్చించలేక అంగన్‌వాడీల అవస్థలు

● బ్యాంకు ఖాతాలకు ఆధార్ కార్డుల లింకులో మెలికలు



గ్యాస్‌ను వినియోగిస్తున్నప్పటికీ ఐసీడీఎస్ నుంచి మాత్రం వంట చెరకు బిల్లులు మాత్రమే మంజూరు చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డుల ప్రకారం ఉన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతల వివరాల ఆధారంగా వంట చేయడానికి ఎంత ఖర్చు అవుతుందనే లెక్కలతో బిల్లులు రూపొందిస్తున్నారు. ఒక్కో పిల్లాడికి రూ.20పైసలు, గర్భిణీ, బాలింతకు రూ.30పైసల చొప్పున పరిగణలోకి తీసుకుని వంట చెరకు ఎంత ఖర్చు అవుతుందనే అంచనాలతో బిల్లుల మొత్తాన్ని లెక్కలు కడుతున్నారు. ఈ లెక్కన సగటున ప్రతీ నెలా రూ.70 నుంచి రూ.90 వరకు వంట చెరకు బిల్లులు వస్తున్నాయి. పిల్లలకు కోడిగుడ్లు ఉడకపెట్టడం మొదలు ఆకు కూరలు, పప్పుచారు, అన్నం వండటానికి గ్యాస్‌పొయ్యినే వినియోగిస్తున్నారు. అన్ని రకాల వంటకాలను గ్యాస్ పొయ్యిపై చేయాలంటే గ్యాస్ వినియోగం భారీగా అవుతుందంటూ అంగన్‌వాడీ ఆయాలు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఈ క్రమంలో కేవలం రెండున్నర నెలలు, రెండు నెలల కంటే ఎక్కువగా గ్యాస్ రావడం లేదని పేర్కొంటున్నారు. వచ్చే బిల్లులు సైతం బ్యాంకు ఖాతాల్లో నెలా నెలా జమ కావడం లేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

సబ్సిడీకి దూరం.. అదనంగా భారం

గ్యాస్ సిలిండర్ విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అంగన్ వాడీ కేంద్రాలు సబ్సిడీకి దూరమవుతున్నాయి. గ్యాస్ పుస్తకాలున్నప్పటికీ బిల్లులు సవ్యంగా రాక పోవడం, వచ్చిన మొత్తం తక్కువగా ఉంటుంది. గ్యాస్ బుక్ చేసుకున్నా సకాలంలో రాకపోవడంతో బ్లాక్‌లో సిలిండర్లను కొనుగోలు చేయాల్సి వస్తుందని అంగన్‌వాడీ కార్యకర్తలు పేర్కొంటున్నారు. దాంతో వచ్చే బిల్లుల కంటే పెట్టే ఖర్చులు పెరిగి పోతున్నాయంటూ నిట్టూర్చుతున్నారు. గ్యాస్ పుస్తకం ద్వారా గ్యాస్ బండలు తీసుకోకపోవడం వల్ల వచ్చే సబ్సిడీ రూ.200ల నుంచి రూ.300 వరకు కోల్పోవడమే కాకుండా బ్లాక్‌లో కొనుగోలు చేయడం వల్ల అదనంగా మరో రూ.300ల వరకు వెచ్చించడంతో కనీసం రూ.500ల పై చిలుకు గ్యాస్ బండలకు ఖర్చు చేయాల్సి వస్తుందనేది వారి వాదన. పిల్లల సంఖ్య, గర్భిణీలు, బాలింతల సంఖ్య ఆధారంగా కేవలం వంట చెరకుకు చెల్లించే బిల్లులు తక్కువ మొత్తంలో రావడమే కాకుండా సకాలంలో రాక పోవడంతో అదోక అదనపు భారంగా మారి అప్పులు చేయాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆధార్‌కార్డు లింకుతో సమస్యలు

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉపాధ్యాయులు గ్యాస్ మంటలను ఎదుర్కొనడానికి ఆధార్‌కార్డు లింకు కారణంగా నిలుస్తోంది. వారు వేతనాలు పొందడానికి ఒక బ్యాంకు ఖాతా పుస్తకం, కేంద్రాల్లో వంటలకు ఉపయోగపడే కూరగాయలు, గ్యాస్, కర్రల బిల్లు ఇతరాత్ర ఖర్చుల నిమిత్తానికి జీరో ఖాతాలు తెరవాలని అధికారులు సూచించడంతో రెండు ఖాతాలను ప్రారంభించారు. అయితే ఒక బ్యాంకు ఖాతాకు ఆధార్‌కార్డు లింకు చేసిన తరువాత మరో ఖాతాకు లింకు చేయడం కుదరదంటూ బ్యాంకు అధికారులు నిరాకరిస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే కచ్చితంగా ఒక ఖాతాను విరమించుకోవాలని సూచిస్తున్నారు. ఈ సమస్య జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీలకు తలనొప్పిగా మారింది. దాంతో ఐసీడీఎస్ నుంచి బిల్లులు పడే జీరో ఖాతాకు అనుసంధానం చేసిన గ్యాస్ పుస్తకాలను వినియోగించకపోవడం, అందుకు సంబంధించిన సబ్సిడీలను సైతం కోల్పోవడం జరుగుతుందనే బాధను ఉపాధ్యాయులు, ఆయాలు వ్యక్తం చేస్తున్నారు. వేతనాల కోసం తెరిచిన ఖాతా, బిల్లుల కోసం తెరిచిన ఖాతాలు రెండూ ఉపయోగకరమైనవే కావడంతో రెండింట్లో ఏ కంటిని పొడుచుకోగలమంటూ ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయాన్ని ఐసీడీఎస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. గ్యాస్ బిల్లుల స్థానంలో కేవలం వంట చెరకు బిల్లులను చెల్లించడం వల్ల జరుగుతున్న నష్టాన్ని సైతం ఉన్నతాధికారులకు ఉపాధ్యాయులు, సూపర్‌వైజర్లు సైతం విన్నవించినట్లు సమాచారం. బ్యాంకు ఖాతాల ఉపసంహరణ అవసరం లేకుండా సంబంధిత అధికారులకు ఐసీడీఎస్ నుంచి లేఖలను అందచేయాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ మేరకు సత్వరంగా చర్యలు చేపట్టడమే కాకుండా, గ్యాస్ సిలిండర్ల వ్యవహారంలో అధికారులు స్పందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



అంగన్‌వాడీ కేంద్రంలోని గ్యాస్ పొయ్యిపై వంట వండుతున్న దృశ్యం

ఐసీడీఎస్ అధికారులు ఏమంటున్నారంటే..

అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు ఆధార్ కార్డు లింక్ సమస్య జిల్లా వ్యాప్తంగా ఉందని కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టు సీడీపీవో శారదశాంత తెలిపారు. అయితే ఈ సమస్యను పరిష్కరించడానికి బ్యాంకు అధికారులతో సంప్రదింపులు చేశామని, ఒక బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డు, ఇంకో ఖాతాకు ఏదైనా ఒక గుర్తింపు కార్డును అనుసంధానం చేసుకునేందుకు బ్యాంకు అధికారులు అంగీకరించినట్లు చెప్పారు. ఈ ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందన్నారు. గ్యాస్ సిలిండర్ల విషయంలో మాట్లాడుతూ.. కేంద్రానికి వచ్చే పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆధారంగానే బిల్లులు చెల్లిస్తాం. ఆ మేరకు వారికి రావాల్సిన బిల్లులు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నగరంలో బాస్కెట్‌బాల్ సందడి

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

ఖమ్మంలో బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సిమెంట్ కోర్టు అయినప్పటికీ అంతర్జాతీయ జాతీయ బాస్కెట్‌బల్ ప్రమాణాలను పాటిస్తూ కోర్టును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీలకు వచ్చిన అతిథుల్లో ఇప్పటికే వివిధ రంగాల్లో పేరుగాంచిన వారున్నారు. బాస్కెట్‌బాల్ రంగంతో పోలీసు, సినీ రంగాలకు చెందిన వారు ఉండటం, వారిలో కొందరు మంగళవారం పోటీల్లో పాల్గొనగా మరికొందరు బుధ, గురువారాల్లో వస్తున్నారు. ప్రతిష్ఠాత్మక పోటీలు కావడంతో రాష్ట్ర బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి నార్మన్ ఐజాక్ ముందుగానే విచ్చేసి నిర్వహణ ఏర్పాట్లు చూస్తున్నారు. హైదరాబాదు జట్టులో ఆటగాడిగా వర్ధమాన సినీ హీరో అరవిందకృష్ణ వచ్చారు. 'న్యూస్‌టుడే' వీరిని పలకరించింది.

క్రీడారంగానికి వెన్నుదన్నుగా పోలీసుశాఖ: ఏసీపీ

క్రీడారంగం, పోలీస్‌శాఖకు అవినాభావ సంబంధం ఉందని, జిల్లా క్రీడారంగాభివృద్ధిలో పోలీస్‌శాఖ వెన్నుదన్నుగా ఉంటోందని ఏసీపీ నరేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం పెవిలియన్ మైదానంలో రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభించిన ఏసీపీ నరేష్‌రెడ్డి క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. జిల్లా క్రీడారంగంలో ఒక్కో అంశాన్ని ఒక్కో పోలీస్ అధికారి అండగా నిలిచి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడంలో జిల్లా సంఘం చూపిన చొరవను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు ఇదే అనుభవంతో జాతీయ పోటీలు నిర్వహించాలని అందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. అంతకు ముందు క్రీడాకారులు మార్చ్‌పాస్ట్ నిర్వహించగా వందన స్వీకారం చేశారు. అనంతరం పోటీలు ప్రారంభిస్తున్నట్టు ఏసీపీ నరేష్‌రెడ్డి ప్రకటించారు. జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి రమణయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐలు రాజిరెడ్డి, నాగేంద్రాచారి, కార్పొరేటర్ దీపక్‌చౌదరి, రాష్ట్ర సంఘం కార్యదర్శి నార్మన్ ఐజాక్, జిల్లా సంఘం సభ్యులు ఆదినారాయణ, పి.వి.రమణ, బి.శ్రీనివాస్, నర్సింహారావు, హాకీ అక్తర్, చంద్రకుమార్, లక్ష్మయ్య చౌదరి, ప్రతాప్‌రెడ్డి, ఇతర సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం వేడుకగా నిర్వహించింది. తొలి మ్యాచ్‌ను ఖమ్మం, మహబూబ్‌నగర్ జట్ల మధ్య నిర్వహించారు. ఇరు జట్లను ముఖ్యతిథి ఏసీపీ నరేష్‌రెడ్డి, సీఐలు పరిచయం చేసుకొని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.



బెలూన్లను ఎగురవేసి పోటీలను ప్రారంభిస్తున్న ఏసీపీ నరేష్‌రెడ్డి

క్రీడాకారులకు ఉద్యోగాలు రావాలి

నార్మన్ ఐజాక్, రాష్ట్ర సంఘం కార్యదర్శి



ఆటగాడికి తన కెరీర్‌పై భరోసా కావాలి. అలా జరగాలంటే క్రీడా కోటలో ప్రతిభగల ఆటగాళ్లకు ఉద్యోగాలు రావాలి. పతకం ఉంటేనే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఉంది. పతకం రావాలంటే ప్రతిభ మరింత పెరగాలి. విజయాలు అందిరావాలి. రాష్ట్ర విభజన జరిగాక ప్రతిభగల క్రీడాకారులు వేర్వేరు జట్లకు ప్రాతినిధ్యం వహించాల్సి వస్తోంది. ఈ పరిణామం ఫలితాలపై ప్రభావం చూపుతోంది. ఇండోర్‌లో ఉడెన్ ఫ్లోరింగ్‌పై ఆడే ఆటను సిమెంట్ కోర్టులపై ఆడాల్సి వస్తోంది. హైదరాబాదు మినహాయిస్తే ఇతర జిల్లాల్లో బాస్కెట్‌కు తగిన సదుపాయాలు, సౌకర్యాలు లేవు. ఏజిల్లాలోనూ పూర్తిస్థాయి స్పోర్ట్స్ అథారిటీ శిక్షకుడు లేరు. వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు ఆటపై అవగాహన కల్పించగలరు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాల్లో క్రీడాకారులు ఎదగాలంటే పూర్తిస్థాయి ఎన్.ఐ.ఎస్ శిక్షకుడు కావాలి. ప్రాంతీయ క్రీడా వసతి గృహాలు, అకాడమీలు అందుబాటులోకి రావాలి. అప్పుడే ప్రతిభా ప్రమాణాల గురించి మాట్లాడుకుంటే మంచిది.

అనుకోకుండా హీరో అయ్యాను..

అరవిందకృష్ణ, సీనియర్ ఆటగాడు, సినీ హీరో



బాస్కెట్‌బాల్ క్రీడాకారుడిగా హైదరాబాదులో జీవితం ప్రారంభించాను. జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీల వరకు ఆడాను. ఒక రోజు నేనొక మాల్ షాపింగ్ చేస్తున్న తరుణంలో ఒక వ్యక్తి దగ్గరకు మేము ఒక కొత్త హీరో కోసం వెతుకున్నాము. ఒకసారి వచ్చి కలవమన్నారు. అంతే.. తర్వాత ఆడిషన్స్, ఇతర కార్యక్రమాలను చకచకా పూర్తి చేశారు. ఇట్స్‌మై లైవ్ స్టోరీలో హీరోగా తీసుకున్నారు. ఇప్పుడు మూడు చిత్రాలు సిద్ధమవుతున్నాయి. వీటిలో రెండు సినిమాలకు పేర్లు పెట్టే దశలో ఉన్నాయి. రుషి చిత్రంలో శ్రుతిహాసన్‌తో హీరోగా చేస్తున్నాను. బాస్కెట్‌బాల్ రంగంలో జాతీయ క్రీడాకారుడిగా ఎదిగాను. చిత్రపరిశ్రమలో అవకాశం రావడంతో నాలుగేళ్లు బాస్కెట్‌బాల్‌కు దూరమయ్యాను. గత ఏడాది కాలంగా తిరిగి అభిమాన క్రీడపై దృష్టిసారించాను. ఆరునెలలు సాధన చేసి తిరిగి హైదరాబాదు జట్టులో స్థానం పొంది ఇక్కడి రాష్ట్ర పోటీలకు వచ్చాను.

మా వంతు కృషి చేస్తున్నాం..

భరత్ చంద్ర, ఖమ్మం జట్టు సీనియర్ క్రీడాకారుడు



సదుపాయాల విషయంలో హైదరాబాదు క్రీడాకారులతో పోటీ పడలేము. అయినా ఆత్మవిశ్వాసంతో ఉన్న సదుపాయాలు, సిమెంట్ కోర్టులపైనే సాధన చేశాము. వేగంగా స్పందించే క్రీడ బాస్కెట్‌బాల్లో కొన్ని రోజులు సాధన లేకున్నా కదిలే వేగంలో తేడా వస్తుంది. ఇలాంటి అంశాలతో పాటు జట్టులోని క్రీడాకారులంతా సమన్వయంతో స్పందిస్తేనే విజయవకాశాలు ఉంటాయి. హైదరాబాదు, రంగారెడ్డి, వరంగల్ జట్లు గట్టి ప్రత్యర్థి జట్లుగా భావిస్తున్నప్పటికీ మిగిలిన జిల్లాలనూ తక్కువ అంచనా వేయడంలేదు. ఖమ్మం జట్టులో సమష్టిగా శ్రమించే క్రీడాకారులు ఉన్నారు. తగు అంచనాలు, వ్యూహం, ప్రత్యర్థి జట్లపై అవగాహనతో రాష్ట్ర పోటీల్లో దిగుతున్నాము. మెరుగైన ఫలితాలు సాధిస్తామనే నమ్మకంతో ఉన్నాము.



ఖమ్మం క్రీడాకారుల కవాతు



మహబూబ్‌నగర్(ఎరుపు), నల్గొండ(ఆరెంజ్) బాలికల మధ్య పోటీ

డిగ్రీ ఫలితాలు వెల్లడి

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్(స్వయంప్రతిపత్తి) కళాశాలలో గత నవంబరు, డిసెంబరు నెలల్లో జరిగిన డిగ్రీ మొదటి, మూడవ, ఐదో సెమిస్టర్ ఫలితాలను మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. యూ.వీరభద్రయ్య విడుదల చేశారు. మొదటి, మూడో సంవత్సరం సెమిస్టర్ ఫలితాలను సీబీసీఎస్ ప్రకారం జీపీఏ రూపంలోనూ, ఐదో సెమిస్టర్ ఫలితాలను పాత పద్ధతిలో మార్కుల రూపంలో విడుదల చేసినట్లు తెలిపారు. విద్యార్థుల ఫలితాలను నోటీసు బోర్డులో చూసుకోవచ్చని, పాసైన విద్యార్థులు రెండు రోజుల్లో వారి ఉత్తీర్ణత మెమోలను తీసుకోవాలని కోరారు. వైస్‌ప్రిన్సిపల్ ఏఎల్ఎన్‌శాస్త్రి, కంట్రోలర్ ప్రభాకర్‌రావు, అడిషనల్ కంట్రోలర్ జరుపుల రమేశ్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్. టి. సుజాత, భౌతికశాస్త్ర అధ్యాపకులు కె. సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలకు ఆధునికత

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని తపాలా సేవలు సైతం వినియోగదారుడి ఇంటివద్దకే వచ్చేలా తపాలాశాఖ ఆధునికతకు శ్రీకారం చుట్టింది. చిన్న యంత్ర పరికరాలు ఉన్న ఒక చిన్న బ్యాగ్ గ్రామీణ తపాలా ఉద్యోగికి ఇవ్వనుంది. గ్రామీణ తపాలా ఉద్యోగి రూరల్ బ్యుసినెస్ అండర్ యాక్సెస్ టు పోస్టల్ నెట్‌వర్క్ పేరుతో చేతిలో ఇమిడే యంత్రాలను అందుబాటులోకి తెచ్చారు. రెండు చిన్న యంత్రాలు ఉన్న బ్యాగును దగ్గర ఉంచుకుంటే గ్రామీణ తపాలా ఉద్యోగి కార్యాలయం, పనివేళలతో నిమిత్తం లేకుండా నేరుగా ఉన్న చోటి నుంచి తపాలా సంబంధిత సేవలు, పొదుపు ఖాతాలు, ఇతర సేవలు అందించవచ్చు. జిల్లాలో పదకొండు వందల మంది జీడీఎస్ ఉద్యోగులు ఉండగా వీరికి బుధవారం నుంచి దశలవారిగా ఖమ్మంలో యంత్రాలపై అవగాహన కల్పించేందుకు తపాలాశాఖ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో 539 గ్రామీణ తపాలా కార్యాలయాలు ఉండగా 1100 మంది ఉద్యోగులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.


గ్రామీణ తపాలా కార్యాలయాలకు అందించనున్న యంత్రం

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్", చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చికందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC: ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, మధ్యాహ్నం: 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, సాయంత్రం: 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, రాత్రి: 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: ఉదయం: 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, సాయంత్రం: 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు: ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, మధ్యాహ్నం: 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, సాయంత్రం: 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, రాత్రి: 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

మా: ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, మధ్యాహ్నం: 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, సాయంత్రం: 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, రాత్రి: 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

జెమిని: ఉదయం: 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), మధ్యాహ్నం: 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, సాయంత్రం: 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, రాత్రి: 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO: ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, మధ్యాహ్నం: 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, సాయంత్రం: 05-01 ఐరన్ మ్యాన్, రాత్రి: 07-12 ది టుక్సెడో.

సమస్యాత్మక భూముల్లో వరి సాగు



రబీ సీజన్‌లో బావులు, బోర్ల కింద సాగుచేసే వరిపైరు చౌడు ఉన్న భూముల్లో సరిగా నిలదొక్కుకోలేక ఎర్రబడి ఎదుగుదల లోపిస్తుంది. ఇలాంటి భూముల్లో వరి నాటుకు ముందు సరైన మెలకువలు పాటిస్తే సమస్యను అధిగమించి మంచి దిగుబడులు పొందవచ్చని కేవీకే శాస్త్రవేత్త టి. యాదగిరిరెడ్డి సూచించారు.

మెలకువలు: ఈ భూముల్లో నీరు ఇంకే స్వభావం తక్కువ కాబట్టి పొలం చుట్టూ మురుగునీరు వెళ్లడానికి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. మట్టిపరీక్ష చేయించి అవసరం మేరకు జిప్సం వాడాలి. సున్నం పాలు ఎక్కువగా ఉంటే గంధకం వేసుకోవాలి. పచ్చిరొట్ట పైర్లు వేసి పూత సమయంలో నేలలో కలియదున్నాలి. రబీలో అవకాశం లేని చోట కంపోస్టు ఎరువులు వేసుకోవాలి. లేదా పశువుల ఎరువు ఉంటే ఎక్కువగా వేసుకోవచ్చు. భూమిని ఎక్కువగా దమ్ము చేయకూడదు. ఎక్కువ సార్లు దమ్ముచేస్తే పొలం బుడుగెత్తి మొక్కలు సరిగా నిలదొక్కుకోలేవు. ముదురు నారు నాటుకోవాలి. దగ్గర దగ్గరగా నాటుకోవాలి. కుదురుకు కనీసం 4 మొక్కలు నాటుకోవాలి. మొక్క తొలిదశలో, పొట్ట దశలో లవణాల వల్ల వరి మొక్కలకు హాని కలుగుతుంది కాబట్టి నీరు ఎక్కువగా పెట్టాలి. అప్పుడప్పుడు పాత నీరు తీసేస్తూ కొత్త నీరు పెట్టాలి. చెరకు కర్మాగారాల నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి జిప్సమ్‌కు బదులుగా వాడుకోవచ్చు. ఎకరాకు 1 టన్ను ప్రెస్‌మడ్‌ను వేసుకోవచ్చు. ఈ భూమిలో జింక్ లోపం బాగా కన్పిస్తుంది. కాబట్టి ఎకరానికి 20 నుంచి 40 కిలోల జింకు సల్ఫేట్ వేసుకోవాలి. పైపాటుగా పైరుపై జింక్‌లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్‌సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకుని జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు. భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలి. భాస్వరం, సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో వేయాలి. ఇందులో కాల్షియం, గంధకం ఉండి చౌడు విరగడానికి ఉపయోగపడుతుంది. పాలచౌడు నేలలైతే మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయకూడదు. రైతులు సమస్యాత్మక భూముల్లో సాగు చేసేటపుడు వరి రకాలను ఎంచుకోవడంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స

జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని సంగారెడ్డి జిల్లా పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రామారావు రాథోడ్ తెలిపారు.

★ సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.

★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.

★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.



★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.

★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.

★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రంచేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.

★ జీవాలు వ్యాధులకు గురయినపుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడుఉప్పు, కొద్దిగా బెల్లంకలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.

★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. యాంటిబయాటిక్ మందులను వాడటం ప్రారంభిస్తే 3-5 రోజుల పాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో వేరే యాంటిబయాటిక్ వాడకూడదు.

★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

పలు రైళ్లకు అదనపు బోగీలు

రైల్వేస్టేషన్(విజయవాడ), న్యూస్‌టుడే: రద్దీ దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం పలు రైళ్లకు ఈనెల 31వ వరకు అదనపు బోగీలు ఏర్పాటు చేసినట్లు రైల్వే సీపీఆర్‌ఓ ఉమాశంకర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

★ రైలు నెంబరు 17255/17256 హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ త్రీటైర్ బోగీ.

★ రైలు నంబరు 12796/12795 సికింద్రాబాద్- విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ చైర్‌కార్.

★ రైలు నంబరు 07757/07758 విజయవాడ-సికింద్రాబాద్ ప్రత్యేక రైలుకు ఒక ఏసీ చైర్‌కార్.

★ రైలు నంబరు 17417/17418 సాయినగర్ షిర్డి-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు ఒక స్లీపర్ బోగీ.

★ రైలు నంబరు 07417/07418 తిరుపతి-నాగర్‌సోల్ వారాంతపు రైలుకు ఒక స్లీపర్ తరగతి బోగీ.

అసంపూర్తి వంతెనతో అవస్థలు



నిరుపయోగంగా ఉన్న సారథీనగర్ అండర్‌బ్రిడ్జిని పరిశీలిస్తున్న టీమాస్ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే: ఖమ్మం మామిళ్ళగూడెం-సారథినగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని అసంపూర్తిగా వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టీమాస్ జిల్లా బాధ్యుడు వై.విక్రమ్ ఆరోపించారు. టీమాస్ రెండవ పట్టణ కమిటీ బృందం మంగళవారం మామిళ్ళగూడెంలోని సారథీనగర్ రైల్వే అండర్‌బ్రిడ్జిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం పాలనలోనే బ్రిడ్జి నిర్మాణానికి రూ.80లక్షలు మంజూరు చేశారని గుర్తు చేశారు. తెరాస పాలకులు మరికొన్ని నిధులను మంజూరు చేసి హడావుడిగా బ్రిడ్జిని ప్రారంభించారని, ఎలాంటి ప్రణాళిక లేకపోవడంతో అది నిరుపయోగంగా మారిందని విమర్శించారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు వై.వినయ్‌కుమార్, ఎండీ.గౌస్, సుదర్శన్, వెంకట్ కుమార్, రాము, వీరబాబు, సూర్యం, ఉపేందర్‌నాయక్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పోలీసు అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2018 కాలమానిని ఆవిష్కరిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్



తెలంగాణ తహసీల్దార్ల సంఘం జిల్లా శాఖ ముద్రించిన కాలమానిని ఆవిష్కరిస్తున్న కలెక్టర్



ఆర్యవైశ్య జిల్లా సంఘం రూపొందించిన కాలమానిని ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా

జిల్లా గనులు

లక్ష్యాన్ని అధిగమించిన నాలుగు ఏరియాల్లో మూడు జిల్లాలోనే..



కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే

సింగరేణి వ్యాప్తంగా గతేడాది డిసెంబరులో జిల్లాలోని గనులు మిగిలిన ఏరియాల కన్నా మిన్నగా బొగ్గుఉత్పత్తిని సాధించి అగ్రగామిగా నిలిచాయి. సంస్థలో మొత్తం 11 ఏరియాలుండగా అందులో నాలుగు ఏరియాలు మాత్రమే డిసెంబరులో నూరుశాతం బొగ్గు ఉత్పత్తిని సాధించాయి. ఈ నాలుగు ఏరియాల్లో మూడు ఏరియాలు జిల్లాలోనే ఉండడం గమనార్హం. ఆరు జిల్లాల్లో విస్తరించిన సింగరేణిలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. ఇవి గత నెలలో లక్ష్యాన్ని దాటి బొగ్గు ఉత్పత్తిని సాధించాయి. కొత్తగూడెం ఏరియా అన్ని ఏరియాల్లోకెల్లా అత్యధిక శాతం బొగ్గు ఉత్పత్తితో అగ్రస్థానంలో నిలిచింది. కొత్తగూడెం బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా జిల్లా గనులు ఏరియాలో 117 శాతం బొగ్గు ఉత్పత్తి లభించడం విశేషం. ఇల్లెందు, మణుగూరు ఏరియాల్లో 113 శాతం చొప్పున బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాయి. రామగుండం-1 ఏరియా నూరు శాతం బొగ్గుఉత్పత్తి లక్ష్యాన్ని సాధించింది. మిగిలిన ఎనిమిది ఏరియాలు లక్ష్యాన్ని సాధించడంలో వెనుకంజలో ఉన్నాయి. రామగుండం-2 ఏరియా 85 శాతం, రామగుండం-3 ఏరియా 95 శాతం, భూపాలపల్లి ఏరియా 64 శాతం, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా 18 శాతం, బెల్లంపల్లి ఏరియా 90శాతం, మందమర్రి ఏరియా 66శాతం, శ్రీరాంపూర్ ఏరియా 83 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించాయి.

ఉపరితల గనుల్లో..: జిల్లాలో విస్తరించిన ఉపరితల గనులు.. ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు దోహదపడ్డాయి. ఉపరితల గనుల్లోనే 80 శాతం వరకు బొగ్గు ఉత్పత్తి అవుతుందన్న విషయం తెలిసిందే. జిల్లాలో కేవలం నాలుగు భూగర్భ గనులు మాత్రమే ఉండగా అందులో ఇల్లెందులోని భూగర్భగనిలో ఉత్పత్తి నిలిచిపోవడంతో మూడు గనులు మాత్రమే పనిచేస్తున్నట్లవుతోంది. ఇవి నష్టాల్లోనే ఉండగా జిల్లాలోని మూడు ఏరియాల్లో విస్తరించిన ఎనిమిది ఉపరితల గనులు ఏరియా లక్ష్యాలను సాధించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. భూగర్భ గనుల్లోని ఉత్పత్తి వెనుకంజను కూడా అధిగమించేందుకు దోహదపడుతున్నాయి. కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు ఏరియాల్లోని ఉపరితల గనులు కేవలం ఒక్క నెలలోనే సుమారు మూడున్నర లక్షల టన్నుల బొగ్గును అధికంగా ఉత్పత్తి చేయడం విశేషం. ఉపరితల గనుల్లో లభించిన అధిక బొగ్గు కారణంగా భూగర్భ గనుల్లో లోటును అధిగమించడంతో పాటు ఏరియాలు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించినట్లైంది.

డిసెంబరులో ఉపరితల గనుల్లో ఇదీ పరిస్థితి..

ఏరియా	ఉత్పత్తి లక్ష్యం	సాధించినది
	(ఉత్పత్తి	టన్నుల్లో..)
కొత్తగూడెం	7,75,000	9,57,429
ఇల్లెందు	4,50,000	5,09,891
మణుగూరు	5,58,500	6,60,946

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



కలెక్టర్ లోకేశ్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: చెవిటి, మూగ విద్యార్థులు పలువురు కలెక్టర్ లోకేశ్ కుమార్‌ను మంగళవారం కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ వారిని ఆప్యాయంగా పలుకరించారు. తిరిగి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

★ వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ కలెక్టర్ లోకేశ్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

★ ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) రాందాస్‌ను టీఎన్జీఓ సంఘం ప్రతినిధులు రామయ్య, బాలకృష్ణ తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టరు డి.లోకేష్‌కుమార్‌కు తెలంగాణ రాష్ట్ర ఉపాధి హామీ మండలి డైరెక్టరు కొరిపెల్లి శ్రీనివాస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరును ఆయన కార్యాలయంలో కలిసిన శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు.

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీనివాస్, ఏపీఆర్వో వల్లోజు శ్రీనివాస్‌లు కలెక్టర్ లోకేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టర్‌ను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న చెవిటి, మూగ విద్యార్థులు

ఉత్పత్తుల విక్రయాలకు వసతుల కల్పన: డీఆర్‌డీవో

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే: స్వయంసహాయ సంఘాల సభ్యులు వ్యవసాయ, చేతి వృత్తుల ద్వారా తయారు చేసిన తినుబండారాలు, దుస్తులు, వస్తువులను నేరుగా విపణిలో వినియోగదారులకు విక్రయించుకునేందుకు వారికి అసవరమైన మౌలిక వసతులను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కల్పిస్తుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి.మురళీధర్‌రావు తెలిపారు. మంగళవారం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాలను ఉత్పత్తి సంఘాలుగా తయారు చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే జిల్లాలో పలు స్వయం సహాయ సంఘాల సభ్యులు తమకు తెలిసిన వృత్తుల్లో నైపుణ్యం కనబరుస్తూ మార్కెట్ రంగంలో వారి ఉత్పత్తులను విక్రయించి లాభాలను ఆర్జిస్తున్నారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మరిన్ని సంఘాలు స్వయం ఉపాధి రంగంలో రాణించేలా డీఆర్‌డీఏ చర్యలు చేపడుతుందన్నారు. జాతీయ జీవనోపాధి కల్పన పథకం ద్వారా మహిళా సంఘాలకు మార్కెటింగ్‌పై అవగాహన కల్పించడంతో పాటు వారి ఉత్పత్తులు ఒక బ్రాండ్‌లా రూపొందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సభ్యులు తయారు చేసే ఉత్పత్తులు నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు వినియోగదారుడికి ధరను అందుబాటులో ఉండనున్నాయన్నారు. విలేకరుల సమావేశంలో పీఎం ఐబీ రామకృష్ణ, ప్రోగ్రామ్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐవో జిల్లా అధ్యక్షుడిగా వసీం ఎన్నిక



ఖమ్మంవిద్యావిభాగం, న్యూస్‌టుడే: స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్(ఎస్ఐవో) జిల్లా అధ్యక్షుడిగా వసీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఖమ్మంలోని జిల్లా కార్యాలయంలో ఈఎన్నిక నిర్వహించారు. అదే విధంగా ఖమ్మం నగరశాఖ అధ్యక్షుడిగా నిజాముద్దీన్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగర కార్యదర్శిగా నిస్సార్ అహ్మద్ ఖాన్, క్యాంపస్ కార్యదర్శిగా అక్బర్‌అలీ, సందేశకార్యదర్శిగా అబ్దుల్ అజీజ్, మీడియా కార్యదర్శిగా అస్గర్‌అలీ, కోశాధికారిగా అమ్మార్ ఎన్నికయ్యారు. ఎస్ఐవో రాష్ట్ర కార్యదర్శి కలీంఅహ్మద్ ఆధ్వర్యంలో ఈఎన్నికలు నిర్వహించారు.

ప్రైవేటు విద్యాసంస్థలకు దాసోహం: ఏఐఎస్ఎఫ్

ఖమ్మం గట్టయ్యసెంటర్, న్యూస్‌టుడే: తిరుపతిరావు కమిటీ ప్రైవేటు విద్యాసంస్థలకు అమ్ముడుపోయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జాగర్లమూడి రంజిత్‌కుమార్ విమర్శించారు. నగరంలోని స్థానిక గిరిప్రసాద్‌భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు తగ్గించడానికి వేసిన తిరుపతిరావు కమిటీ ఫీజులను తగ్గించకపోగా సంవత్సరానికి 10శాతం ఫీజులు పెంచుకోవచ్చని ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం ద్వారా కమిటీ ప్రైవేటు విద్యాసంస్థలతో కుమ్మక్కవడం స్పష్టమవుతుందన్నారు. ఇప్పటికైనా ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఫీజుల దోపిడీని అడ్డుకోవాలన్నారు. ఈ కమిటీ నివేదికపై ఆందోళనను ఉద్ధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇటికల రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, గోపి, కవిత, మహేశ్వరి, సమతి, రమాదేవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే: ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు వేసిన తిరుపతిరావు కమిటీ వారికి అమ్ముడుపోయిందని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయినపల్లి రాము విమర్శించారు. నగరంలోని రామనర్సయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా, వైద్యం వ్యాపారం అవుతున్న నేటి కాలంలో పేదవర్గాలను ఆదుకునేందుకు ఫీజులను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ఫీజుల నియంత్రణను అమలు చేస్తామన్న కేసీఆర్ ఆ ఊసే మరిచారని ఆరోపించారు. సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మందా సురేష్, ఎన్ ఆజాద్, నాయకులు షేక్ మహి, సురేష్, ఉమా, వెంకట్, శిరీష, సిరి, నందు, వాసు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

ప్రభుత్వాల విధానాలతో వ్యవసాయం చేయలేని దుస్థితి



తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగానే ప్రస్తుతం రైతులు వ్యవసాయం చేయలేని దుస్థితి ఏర్పడిందని అఖిల భారత రైతు-కూలి సంఘం రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య ఆరోపించారు. గులాబిరంగు పురుగుతో నష్టపోయిన రైతులకు పరిహారం, నష్టానికి విత్తన సంస్థలు, ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాండ్ చేస్తూ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రఘునాథపాలెం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, నాయకులు జి.రామయ్యా, సీహెచ్ శిరోమణి, ఆవుల మంగతాయి, ఎన్.సూర్యనారాయణ, కేళోతు పాపా పాల్గొన్నారు.

ప్రతిభ

BANK EXAMS

GENERAL AWARENESS

Present CEO of NCDEX is ...?



Writer:
Veeraswamy. A
Subject Expert

★ Bank of Maduhra Limited merged with .... A: 2
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI)-based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in central government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union Government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which Bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

టీఆర్‌టీ-2017

ENGLISH METHODOLOGY

METHODS OF TEACHING ENGLISH
APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

ప్రాంగణంలో ప్రహసనం

బొమ్మ పలుకు

ఖమ్మం బస్‌స్టేషన్ ప్రయాణికుల ఓపికకు పరీక్ష పెడుతోంది. అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. వివిధ ప్రాంతాల నుంచి ఖమ్మం ద్వారా నిత్యం వేల సంఖ్యలో ప్రయాణిస్తారు. ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త, దుర్వాసన, అసౌకర్యాలు ప్రయాణికులను అవస్థలకు గురిచేస్తున్నాయి. అసలే ఇరుకైన స్థలం, అందులోనూ ప్రయివేటు వాహనాల ప్రవేశంతో కనీసం ఫ్లాట్‌ఫాం వద్దకు చేరుకోలేని దుస్థితి. ఇక బస్సుల రాకపోకలకు కూడా డ్రైవర్లు అపసోపాలు పడుతున్నారు. ఫ్లాట్‌ఫాం మీదకు రావాలన్నా, బయటకు వెళ్లాలన్నా పద్మవ్యూహంలో చిక్కినట్లే అవుతోంది. మంగళవారం నాటి ఈ దృశ్యాలను 'ఈనాడు' ఛాయాగ్రాహకంలో బంధించింది.

–చిత్రాలు: కె.శ్రీనివాస్



అడ్డదిడ్డంగా నిలిపిన ద్విచక్రవాహనాలు



తాగునీరు ఈ డ్రమ్ముల నుంచి సరఫరా



ప్రయాణికుల ప్రాంగణంలోకి వస్తున్న ఓ హోటలోని మురుగు నీరు



ఖమ్మం ప్రయాణికుల ప్రాంగణంలో ఆవరణలో పేరుకుపోయిన చెత్త

గీతం డీమ్డ్ వర్శిటీ, 'ఈనాడు' సంయుక్త నిర్వహణలో

ఇంటర్ తర్వాత విద్య, ఉపాధి అవకాశాలపై 5న సదస్సు

ఖమ్మం: గీతం డీమ్డ్ వర్శిటీ, 'ఈనాడు' సంయుక్త నిర్వహణలో ఈనెల 5వ తేదీన ఖమ్మంలో యువత-భవిత పేరిట విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు గీతం ప్రవేశాల విభాగం సంచాలకుడు ఆచార్య కె.నరేంద్ర మంగళవారం తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు భక్తరామదాసు కళాక్షేత్రం, రైతుబజార్ పక్కన, బస్టాండ్ దగ్గర, ఖమ్మంలో ఈ సదస్సు జరగనుందన్నారు. ఇంటర్మీడియట్ తర్వాత ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, ఆర్ట్స్, కామర్స్, సైన్స్, బీఎస్సీ వంటి కోర్సుల్లో వస్తున్న మార్పులతో పాటు డిగ్రీ అనంతరం పీజీ స్థాయిలో లభిస్తున్న విద్యావకాశాలను నిపుణులు వివరిస్తారన్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్‌లో ఏయే కోర్సులకు డిమాండ్ ఉంది, ఇంజినీరింగ్‌లో కోర్సుల ఎంపిక ఏ విధంగా చేసుకోవాలి, మంచి కళాశాలలను ఎంచుకునే విధానం, ఇంజినీరింగ్‌లో ప్రవేశం పొందిన తర్వాత తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు తెలియజేస్తారన్నారు. ఈ సదస్సులో విద్యార్థులు తమ సందేహాలను సైతం నివృత్తి చేసుకునే విధంగా ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తారన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ వంటి కోర్సులు చదివే విద్యార్థులకు గల ఉద్యోగావకాశాలు ఎలా ఉన్నాయనేవి తెలియజేస్తారన్నారు. చదువు మధ్యలో ఆపేసి ఇంటివద్దనే ఉంటున్నవారు అందుబాటులోకి వచ్చిన దూరవిద్యావిధానం గురించి తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా గీతంలో ప్రవేశం పొందగోరేవారికి గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్) -2018కి సంబంధించిన సమాచారం అందజేయడానికి ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రవేశ పరీక్షా విధానం, పరీక్షా కేంద్రాలు, నమూనా పరీక్షకు సంబంధించిన సమాచారం తదితర వివరాలను ఈ కేంద్రం నుంచి పొందవచ్చన్నారు. గీతం డీమ్డ్ వర్శిటీ ఆన్‌లైన్ దరఖాస్తు విధానం గురించి కూడా తెలుసుకోవచ్చన్నారు.

గురుకుల ప్రతిభా కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

కొణిజర్ల, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తనికెళ్లలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో 2018-19 ఏడాదికిగానూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన గురుకుల సొసైటి జిల్లా సమన్వయకర్త పి. రత్నకుమారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 45 చొప్పున మొత్తం 90 సీట్లు ఉన్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 31జిల్లాల గిరిజన బాలుర విద్యార్తులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీజీటీడబ్ల్యూ గురుకులం. తెలంగాణ. జీవోవీ. ఇన్ అనే వైబ్‌సైట్‌లో ఈ నెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వచ్చే నెల ఫిబ్రవరి 4న నిర్వహించే ప్రవేశపరీక్షకు హాజరుకావాలని సూచించారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య, వసతి, మెటీరియల్స్ అందించడమే కాకుండా మొదటి నుంచి ఐఐటీ, నీట్, ఎంసెట్ పరీక్షలకు ప్రత్యేక తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం రామాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఇక్కడి ఆంజనేయస్వామికి అభిషేకం నిర్వహించారు. భక్తులు సింధూరాన్ని ధరించి హనుమాన్ చాలీసాను పఠించారు. ప్రధాన ఆలయంలో అర్చకులు సుప్రభాతం పలికి ఆరాధన చేశారు. క్షేత్ర విశిష్టత అలరించింది. వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్వక్సేన పూజ చేసి పుణ్యాహ వాచనం నిర్వహించి కంకణధారణ జరిపారు. కన్యాదానం చేసి ప్రవరను పఠించి సీతమ్మకు యోక్త్రాన్ని రామయ్యకు యజ్ఞోపవీతాన్ని ధరింపజేశారు. మంగళవాయిద్యాలు మార్మోగుతుండగా మాంగళ్యధారణ జరిపి తలంబ్రాల వేడుకను నిర్వహించారు. దర్బారు సేవ పరమానందాన్ని పంచింది. రాపత్తు సేవ భక్తులను మంత్రముగ్ధులను చేసింది. నేడు పునర్వసు మండపంలో రాపత్తు ఉత్సవం జరుగుతుందని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు. ఈనెల 8 వరకు ఈ సేవలు జరుగుతాయన్నారు. 9 నుంచి 11 వరకు విలాసోత్సవాలు ఉంటాయన్నారు.

రైతన్నల పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్

అల్లీపురం(ఖమ్మం అర్బన్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తోందని, రైతన్నల పెన్నిధి ముఖ్యమంత్రి అని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బుడన్‌బేగ్ కొనియాడారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు నూతన సంవత్సరం నుంచి 24 గంటల వ్యవసాయ విద్యుత్తు సరఫరాను సీఎం అందిస్తున్నారని ఆయన అన్నారు. నగర 7వ డివిజను అల్లీపురంలో మంగళవారం సాయంత్రం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను, పథకాలను అమలు చేస్తోందన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతులకు రుణమాఫీ చేశారని అన్నారు. యాదవులకు గొర్రెలు, మత్స్యకారులకు చేపపిల్లలు అందించారని, ఇప్పుడు రైతులకు 24 గంటల విద్యుత్తును అందించారన్నారు. వచ్చే పంటకాలం నుంచి రైతులకు ఎకరాకు రూ.8వేల నగదు ఇచ్చేలా పథకాన్ని సిద్ధం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు, మందడపు సుధాకర్, నాయకులు ఆళ్ల వెంకటరెడ్డి, భీరెడ్డి నాగచంద్రారెడ్డి, రావూరి సైదుబాబు, చేతుల నాగేశ్వరరావు, సంక్రాంతి నాగేశ్వరరావు, వెనిగండ్ల నాగేశ్వరరావు, కృష్ణ, సోందుమియా, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



అల్లీపురంలో వ్యవసాయ మోటారు వద్ద బేగ్ తదితరులు



గీతాలు ఆలపిస్తున్న గాయకులు

ఘనంగా స్వస్థత వాగ్దాన మహాసభలు

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గెత్సేమని మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దహించు అగ్ని స్వస్థత వాగ్దాన మహాసభలు మంగళవారం నగరంలోని పెవిలియన్ మైదానంలో మంగళవారం రాత్రి ప్రారంభమయ్యాయి. సభలను నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ గుగులోత్ పాపాలాల్, తెరాస నగర అధ్యక్షుడు కమర్తపు మురళి ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రముఖ ప్రసంగికులు డాక్టర్ థామస్, మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డి.యిర్మియా మాట్లాడుతూ నిత్య ఆరాధన, మంచి నడవడికతో దేవుడి కృపకు పాత్రులవుతారన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు డి.రాజేష్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయకులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.

నేటి నుంచి టీ-20 లీగ్స్ ప్రారంభం



కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జి.వెంకటస్వామి(కాకా) మెమోరియల్ టీ-20 లీగ్స్ క్రికెట్ మ్యాచ్‌లు బుధవారం నుంచి కొత్తగూడెం ప్రకాశం మైదానంలో నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకట్ తెలిపారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ దివంగత మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి స్మారకార్థం జి.వెంకటస్వామి మెమోరియల్ తెలంగాణ టీ20 లీగ్‌ను డిసెంబరు 22న సికింద్రాబాద్‌లో పురపాలక శాఖామంత్రి కేటీఆర్ ప్రారంభించినట్లు చెప్పారు. ఐపీఎల్ తరహాలో సాగే మ్యాచ్‌లలో పూర్వ పది జిల్లాల జట్లు పాల్గొంటున్నాయన్నారు. దాదాపు 135 మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. వాటిల్లో 52 మ్యాచ్‌లు ఆయా జిల్లాలలో 83 మ్యాచ్‌లు హైదరాబాద్ కొనసాగుతాయన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు స్థానిక ప్రకాశం మైదానంలో సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లీగ్ మ్యాచ్‌లు కొనసాగించనున్నట్లు వెల్లడించారు. మొదటి మ్యాచ్ భద్రాద్రి కొత్తగూడెం వర్సెస్ సూర్యాపేట ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ నాలుగు జిల్లాల జట్టులో విజేతగా నిలిచిన జట్టు వరంగల్ టీమ్‌తో 9, 10 తేదీల్లో సిద్ధిపేటలో జరిగే సెమీఫైనల్ మ్యాచ్‌లో పాల్గొంటుందని తెలిపారు.

రెండు జిల్లాల జట్లు ఎంపిక

ఖమ్మం జట్టు: ఎస్‌కె.అక్బర్‌పాషా, ఎ.జైరామ్, అఖిల్, కె.విజయ్, ఎస్‌కె.జహీద్, ఎస్‌కే.అజహర్, ఎస్‌కె.అసిఫ్‌అలీ, రాజశేఖర్, టి.హరీశ్, షబ్బు, ఎం.రవిసుమంత్, కె.అభిలాష్, కె.శ్రీనివాసరావు, పి.సతీశ్, టీవీఎస్ఎస్.నారాయణ తేజ, రియాజ్, విరంచి, రాజు, పి.అజయ్‌పుష్కర్. కోచ్‌గా తురబ్‌అలీ, మేనేజర్‌గా ఫారూఖ్ వ్యవహరించనున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు: ఎం.డేవిడ్ రిచ్చర్డ్స్(కెప్టెన్ కొత్తగూడెం), బి.సాయికుమార్(వైస్‌కెప్టెన్, ఇల్లెందు), బి.రాజ్‌కుమార్(కొత్తగూడెం), బి.శశికాంత్(కొత్తగూడెం), జె.అరుణ్(కొత్తగూడెం), జి.రాజ్‌కుమార్(పాల్వంచ), ఆదిత్య(పాల్వంచ), బి.శ్రావణ్(పాల్వంచ), సత్య(పాల్వంచ), బి.శ్రావణ్(కొత్తగూడెం), ఎస్.వంశీ(పాల్వంచ), సాయి వంశీ(ఇల్లెందు), సుధీర్(ఇల్లెందు), నందురెడ్డి(మణుగూరు), అజయ్(మణుగూరు), చేకూరి వంశీ(భద్రాచలం), అరాఫత్(రుద్రంపూర్), జి.నిశాంత్(రుద్రంపూర్), మహేశ్(రుద్రంపూర్), ధీరజ్(ఇల్లెందు) ఉన్నారు. కోచ్‌గా టి.సన్నిసోబర్స్, మేనేజర్‌గా జి.రాకేశ్ వ్యవహరించనున్నారు.

రైతుబజారు కూరగాయల ధరలు (రూ.లలో)

టమాట 10, వంకాయ 24, బెండకాయ 30, పచ్చిమిరప 26, కాకర 40, బీర 40, కాలీఫ్లవర్ 30, క్యాబేజీ 24, క్యారెట్ 60, దొండకాయ 28, ఆలుగడ్డలు 16, ఉల్లిగడ్డలు 45, గోరుచిక్కుడు 30, దోసకాయ 24, సొరకాయ 12, పొట్లకాయ 20, అరటికాయ (1) 10, ఫీల్డుబీన్స్ 40, చామగడ్డ 44, ములగకాడ 10, ఆకుకూరలు 10, కంద 60, బీట్‌రూట్ 34, కీరదోస 20, బీన్స్ 60. (నిన్నటివి).



కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే పువ్వాడ చిత్రంలో ఆర్థిక మంత్రి ఈటల

సీఎంను కలిసిన ఎమ్మెల్యే

ఖమ్మం బుర్హాన్‌పురం, న్యూస్‌టుడే: ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇటీవల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంచిన విధానాన్ని సీఎంకు వివరించారు. నియోజవర్గంలో పార్టీ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు.

పరిధి పెరిగినా తరగని పాట్లు

- ఇళ్ల మధ్యే నిలుస్తున్న మురుగు
- శిథిలావస్థకు చేరిన రహదారులు

ఆరో డివిజన్‌లో అవస్థల పర్వం



ఇళ్ల మధ్య ఖాళీ ప్రదేశంలో చేరిన మురుగు



కాలువలు నిర్మించక గుంతలో నిలిచిన మురుగునీరు

ఖమ్మం గట్టయ్యసెంటర్, న్యూస్‌టుడే

పంచాయతీలో ఉన్న గ్రామాలను నగరపాలకంలో విలీనం చేశారు. విలీన పంచాయతీల కలయికతో డివిజన్ పరిధి పెరిగింది. అయినా నిధుల కేటాయింపు స్వల్పమే. విలీనంతోనైనా సమస్యలు తీరుతాయని, సౌకర్యాలు సమకూరుతాయని భావించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. ఆయా ప్రాంతాల ప్రజలు మారుమూల పల్లెల కంటే దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. పన్నులను ముక్కుపిండి వసూలు చేస్తున్న నగరపాలకం తమ ప్రాంతంలో మౌలిక సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని 6వ డివిజన్ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

విలీనంతో విస్తరించిన డివిజన్

శివారు ప్రాంతమైన వైఎస్ఆర్ కాలనీని సైతం 6వ డివిజన్‌లో కలపడంతో కాలనీకి చెందిన 4వేల మంది జనాభా 6వ డివిజన్ పరిధిలోకి వచ్చారు. దీంతో డివిజన్ జనాభా 9వేలకు చేరడంతో డివిజన్ పరిధి పెరిగిపోయింది. డివిజన్‌కు కేటాయిస్తున్న నిధులు ఏమూలకు సరిపోవడం లేదని ప్రజలు, స్థానిక కార్పొరేటర్ వాపోతున్నారు. అధ్వాన రహదారులతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీగా ఉన్నపుడు నిర్మించిన కాలువలు శిథిలావస్థకు చేరడంతో పరిసరాలలో మురుగునీరు, చెత్తా చెదారం పేరుకుపోయి దుర్గంధంభరితంగా మారి దోమలకు ఆవాసాలవుతున్నాయి. నగరంలోని 50 డివిజన్లలో పెద్దదైన ఆరో డివిజన్‌కు అన్ని డివిజన్ల మాదిరిగా నిధులు కేటాయించడంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేని పరిస్థితి నెలకొంది.

గతమే నయం

ప్రస్తుతమున్న 6వ డివిజన్‌లోని ఖానాపురం గ్రామం, టేకులపల్లి, రస్తోగినగర్, లక్ష్మినగర్‌లు గతంలో ఖానాపురం హవేలీ గ్రామపంచాయతీలో ఉండేవి. ఈ ప్రాంతాల్లో కొన్ని చోట్ల డ్రైనేజీలు, సీసీ రహదారులు నిర్మించారు. ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. డివిజన్‌లో కొత్తగా అక్కడక్కడా మురుగు కాల్వలు, రహదారులు నిర్మించారు. 6వ డివిజన్‌కు మొదటి విడతగా వచ్చిన రూ.30 లక్షలతో పాటు ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్ ప్రత్యేక నిధులతో సుమారు రూ.కోటి విలువచేసే పనులు చేపట్టినప్పటికీ పూర్తిస్థాయిలో నిధులు సరిపోకపోవడంతో డివిజన్ అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది.

రెండు డివిజన్‌లకు ఒకటే వాహనం

డివిజన్‌లలో ఇళ్లలో నుంచి వచ్చే చెత్తను సేకరించేందుకు ట్రాక్టర్‌లు ఏర్పాటు చేశారు. అయితే 5, 6వ డివిజన్లకు ఒకే ట్రాక్టర్ ఉండటంతో చెత్త సేకరణ పూర్తిస్థాయిలో జరగటంలేదు. దీంతో డివిజన్‌లోని పరిసరాలలో చెత్త పేరుకుపోయి దోమలకు, పందులకు ఆవాసాలుగా మారుతున్నాయి. కాలువలను సైతం సరిగా నిర్వహించనందున మురుగు ఎక్కడికక్కడే పేరుకుపోయి ఇబ్బందికరంగా మారుతుంది.

మురుగుతో ఎన్నో బాధలు..



వెంకటేశ్వర్లు, టేకులపల్లి

టేకులపల్లిలో ఇల్లు నిర్మించుకుని ఆరేళ్లు కావస్తుంది. ఇప్పటివరకు కాలనీలో మురుగు కాలువలు నిర్మించలేదు. ఎవరి ఇంటి వరకు వారే కాలువను నిర్మించుకున్నారు. దీంతో ఇళ్ల మధ్య ఖాళీ ప్రదేశాలలో మురుగు చేరి దుర్గంధాన్ని వెదజల్లుతోంది. దీంతో పరిసర ప్రాంతాల్లో దోమలు పెరిగిపోతున్నాయి. బురదలో పందులు సంచరిస్తున్నాయి.

మురుగు కాలువలు లేవు



సుధాకర్, ఖానాపురం

కాలనీలో కొన్ని వీధుల్లో మురుగుకాలువలు లేవు. ఉన్న కాలువల్లో నిర్వహణ అధ్వానంగా ఉంది. సీసీ రోడ్డు వేశారు. పక్కన మట్టి పోయకపోవటం వల్ల పాఠశాల బస్సులు వచ్చినప్పుడు ఇబ్బందిగా ఉంది. ఒకేసారి రెండు వాహనాలు వస్తే కిందకు వెళ్లటం ఇబ్బందిగా ఉంటుంది. కొందరు ద్విచక్రవాహనదారులు కిందపడిన సంఘటనలు జరుగుతున్నాయి.



కార్పొరేషన్లు ఏర్పాటైనప్పుడు డివిజన్‌కు రూ.30లక్షలు ఇచ్చారు. అవి సరిపోక ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్ ప్రత్యేక నిధుల ద్వారా సుమారు రూ.కోటి నిధులు సమకూర్చుకున్నాం. వాటితో డివిజన్‌లో వివిధ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులు చేపట్టాం. తాజాగ రూ.25లక్షలు మంజూరయ్యాయి. ప్రస్తుత పరిస్థితుల్లో డివిజన్ అభివృద్ధికి సుమారు రూ.10కోట్లు అవసరముంటుంది. అభివృద్ధి చెందుతున్న డివిజన్లకు అధిక మొత్తంలో నిధులు కేటాయించాలి.

ఆత్కూరి హనుమాన్, 6వ డివిజన్ కార్పొరేటర్

నేటి నుంచి లబ్ధిదారుల ఎంపిక

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ పరిధిలో ఎస్సీ కార్పొరేషన్‌కు దరఖాస్తుచేసుకున్న వారిలో లబ్ధిదారుల ఎంపిక బుధవారం నుంచి చేపట్టనున్నట్లు కమిషనర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. 3 నుంచి ఈనెల 6 వరకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డివిజన్ నుంచి వచ్చిన దరఖాస్తుల్లో లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం ఒకటో డివిజన్ కైకొండాయగూడెం, రెండో డివిజన్ పాండురంగాపురం, 3వ డివిజన్ బల్లేపల్లి, ఎన్‌ఎస్‌పీ అధికారుల అతిథి గృహంలో 4,5,6 డివిజన్ల వారికి, ఏడో డివిజన్ వారికి పుట్టకోటలో, 8వ డివిజన్ వారికి గోపాలపురం పార్కులో, 9వ డివిజన్ వారికి రోటరీనగర్ పార్కులో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. దరఖాస్తుదారులకు ఇప్పటికే సంక్షిప్త సమాచారాన్ని చరవాణికి అందించామని, దరఖాస్తుదారులు నిర్ధేశించిన సమయాల్లో ఆయా ప్రాంతాల్లో హాజరు కావాలని సూచించారు.

కమ్యూనిస్టుల బలోపేతానికి పోరాటాలు నిర్వహిస్తాం

ఖమ్మం గట్టయ్యసెంటర్, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో కమ్యూనిస్టుల బలోపేతానికి ప్రజాపక్షాన పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ ఖమ్మం నగర కార్యదర్శి ఎస్‌కె.జానిమియా పేర్కొన్నారు. నగర 45వ డివిజన్ శాఖ మహాసభ ఎండి.హనీఫ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా శాఖ నూతన కార్యదర్శిగా ఎండి.హనీఫ్‌ఖాన్, సహాయకార్యదర్శులుగా మోహిషీన్‌జాన్, అహ్మద్‌షరీఫ్, డివిజన్ కార్యవర్గసభ్యులుగా ఎండి.షరీఫ్, ఎస్‌కె.యాకూబ్, ఎస్‌కె.అబ్దుల్‌రహీంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.సలాం, కార్యదర్శులు వై.సాంబశివరెడ్డి, నూనెశశిధర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నగరంలో ముగ్గులపోటీలు

ఖమ్మం బుర్హాన్‌పురం, న్యూస్‌టుడే: తెరాస ఆధ్వర్యంలో బుధవారం నుంచి నగరంలోని అన్ని డివిజన్లలో ముగ్గుల పోటీలు నిర్వహించాలని నగర అధ్యక్షుడు కమర్తపు మురళి సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన తెరాస అనుబంధ సంఘాల నేతలు, పలువురు కార్పొరేటర్‌లతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా మురళి మాట్లాడుతూ ఈ నెల 11 వరకు రోజుకు ఐదు డివిజన్లలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్‌లు కోటేశ్వరరావు, వలరాజు, మనోహర్‌రావు, పాపారావు, శ్వేత, ఇందిర, వాణి, నాయకులు బి.విజయ్‌కుమార్, వినయ్‌కుమార్, పద్మ, పద్మజారెడ్డి, అంజిరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



తెరాస అనుబంధ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న నగర అధ్యక్షుడు కమర్తపు మురళి

ఆటో కార్మికులకు అడ్డాల కేటాయింపుపై హర్షం

మయూరిసెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని ఆనందవిహార్ సమీపంలో ఆటోకార్మికులకు అడ్డాను కేటాయించడంతో ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉపేందర్ మాట్లాడుతూ ఆనందవిహార్ అడ్డాలో ఆటోకార్మికులకు రెండు ఆటోలు పెట్టడానికి అనుమతిచ్చారని తెలిపారు. ఆటోడ్రైవర్ వృత్తిచేస్తూ జీవిస్తున్న ఆటో కార్మికులకు పోలీసులు సహరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆటోకార్మికులకు ఏసీపీ సదానిరంజన్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ, ఉపేందర్, శ్రీను, మదార్, సురేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆటోకార్మికులకు సూచనలు ఇస్తున్న ఏసీపీ సదానిరంజన్

తెదేపా డివిజన్ నూతన కమిటీల నియామకం

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: తెలుగు దేశం పార్టీ 23, 24 డివిజన్ కమిటీలను మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ నాయకులు కొమ్మినేని వాసుదేవరావు, ఎలినేని వెంకటరమణ, కార్పొరేషన్ అడ్‌హాక్‌కమిటీ కన్వీనర్ కూరపాటి వెంకటేశ్వర్లు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. 23డివిజన్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు కొమ్మినేని వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శి దొంతి సర్వశ్రీను, 24 డివిజన్ అధ్యక్షుడిగా కర్నాటి సీతారాములు, గౌరవ అధ్యక్షుడు ఎలినేని వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు, రాయిపూడి జైకర్, గొడ్డెటి మాధవరావు, జాన్‌బీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు నియామక పత్రం అందజేస్తున్న కూరపాటి వెంకటేశ్వర్లు

ఇంటింటి సర్వే

మయూరిసెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని 48వ డివిజన్ సాయిబాబా టెంపుల్ రోడ్డులో టీమాస్ మూడవ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా టీమాస్ జిల్లా కన్వీనర్ యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ తెరాస పాలన మాటలు గొప్ప, ఆచరణ శూన్యం అన్న చందంగా ఉందని విమర్శించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పలు సమస్యలు టీమాస్ బృందానికి ప్రజలు వివరించారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు లింగయ్య, రవి, వీరబాబు, లక్ష్మయ్య, వెంకటరమణ, రంగయ్య, చంద్రశేఖర్, కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం

త్వరలో మరమ్మతులు చేపడతాం: కమిషనర్

ఖమ్మం నగరపాలకం, న్యూస్‌టుడే: గత నెల 25న 'రహదారి జలమయం', 'నీళ్ల పట్టే దెలా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు కమిషనర్ స్పందించారు. వైరారోడ్డు లోని లీకేజీకి, పార్శిబంధంలోని చేతిపంపునకు త్వరలోనే మరమ్మతులు చేస్తామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దైనందిని, కాలమానినిల ఆవిష్కరణ

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సాంకేతిక సహాయకుల సంఘం 2018 కాలమానిని, దైనందినిలను మంగళవారం డీఆర్‌డీవో వి.మురళీధర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు పీడీ ఇందుమతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ సాంకేతిక అంశాలతో కూడి దైనందిని ఎంతో ఉపయోగకరంగా ఉందని అభినందించారు. సంఘం అధ్యక్షుడు మద్దాలి శ్రీనివాస్, ఉద్యోగ సంఘాల జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి, నవాబ్‌పాషా, సూర్యప్రకాశ్, ఉపాధి సిబ్బంది, జొన్నలగడ్డ రాము, మేరుగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న వైద్యులు భారవి, రాకేష్



కాలమానిని ఆవిష్కరిస్తున్న డీఆర్‌డీవో మురళీధర్‌రావు

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే: సీఐటీయూ ఖమ్మం రెండవ పట్టణ కమిటీ రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని మంగళవారం స్థానిక మంచికంటి భవన్‌లో ప్రముఖ వైద్యులు డాక్టర్ భారవి, డాక్టర్ చల్లగుళ్ల రాకేష్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్యులు మల్లిఖార్జున్, సాయిమారుతి, రఫీ, సీఐటీయూ నాయకులు గురుమూర్తి, తాళ్ళూరి రాము, పాషా, వెంకట్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల యూనియన్(ఐఎన్‌టీయూసీ 3194) ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు ఆవిష్కరించారు. ఖమ్మం వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కళాధర్, రామారావు, నారాయణ, డాక్టర్ రాజేశ్, డాక్టర్ కోటిరత్నం పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్, న్యూస్‌టుడే: జిల్లా రాడ్ బెండింగ్ మేస్త్రీ, వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) కాలమానిని, దైనందినిని స్థానిక జడ్పీ సెంటర్ అడ్డాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి స్టీల్ యజమాని టి.నరేష్ మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు లింగయ్య, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, చంద్రశేఖర్, ప్రభాకర్, ఇసాక్, వాసు, నాగేశ్వరరావు, ఏసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: రిక్కాబజారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ దైనందినిని అర్బన్ ఎంఈవో ఎం.శ్రీనివాస్ ఆవిష్కరించారు. కాలమానిని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ ఆవిష్కరించగా టేబుల్ కాలమానిని స్థానిక ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.నాగిరెడ్డి, నగర అధ్యక్ష, కార్యదర్శులు అన్వర్, వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

కామేపల్లి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయల సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్ ప్రభుత్వాన్ని కోరారు. కామేపల్లి ఎంఈవో కార్యాలయంలో నూతన సంవత్సర కాలమానిని, దైనందినిని ఎంఈవో ప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రవికుమార్, మున్నీరు పాల్గొన్నారు.

★ కామేపల్లి ఎంఈవో కార్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర కాలమానిని ఎంఈవో ప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు ఎం.నరసింహారావు, ఎన్. సుధాకర్‌రావు, ఎన్.అప్పారావు, వి.శ్రీనివాసరావు, వి.లక్ష్మీసావిత్రి, రామారావు పాల్గొన్నారు.

నూర్‌బాషా, దూదేకుల సంఘం నగర కన్వీనర్‌గా షేక్ జాని

ఖమ్మంగాంధీచౌక్, న్యూస్‌టుడే: తెలంగాణ ముస్లిం నూర్‌బాషా దూదేకుల సంఘం ఖమ్మం నగర కన్వీనర్‌గా షేక్ జానీ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ మదార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సిద్దాసాహెబ్, రాష్ట్ర మహిళా నాయకురాలు షకీనాతో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణపై దృష్టి సారించాలి

కామేపల్లి, న్యూస్‌టుడే: క్షయ వ్యాధి నివారణపై దృష్టి సారించాలని మండల వైద్యాధికారి జితేందర్‌నాయక్ అన్నారు. మంగళవారం కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలకు క్షయ వ్యాధి, శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు సంబంధించి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి సీతల్‌చంద్ర, వైద్య సిబ్బంది దుబ్‌సింగ్, సుగుణశ్రీ, జ్యోతి లక్ష్మి, భద్రమ్మ, రాజు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పక వేయించాలి

కామేపల్లి, న్యూస్‌టుడే: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలని పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి టి.నర్సింహులు అన్నారు. మంగళవారం కామేపల్లి, ముచ్చర్లలో గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వందశాతం పశువులకు వేయాలని పశువైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఎం.రాకేశ్‌కుమార్, సిబ్బంది కార్తీక్, సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

న్యాయమైన కోర్కెల అమలు కోసం పోరాడుదాం

కామేపల్లి, న్యూస్‌టుడే: న్యాయమైన కోర్కెల అమలు కోసం పోరాడుదామని టీ-మాస్ ఖమ్మం జిల్లా ఛైర్మన్ డి.జ్వలిత అన్నారు. మంగళవారం కామేపల్లిలో ఏర్పాటైన టీమాస్ సమావేశంలో ఆమె మాట్లాడారు. జనాభాలో 93శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. సామాజిక తెలంగాణ నిర్మాణం జరగకుండా బంగారు తెలంగాణ నిర్మాణం అసాధ్యమన్నారు. తెరాస ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినా వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎర్ర శ్రీకాంత్, దుగ్గి కృష్ణ, మనోహర్, జనార్దన్‌చారి, బోడా మంగ్యాజీనాయక్, బి.శ్రీనివాస్, జె.రాములు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జ్వలిత

7న బహిరంగ సభను విజయవంతం చేయండి

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: చాకలి కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మి చేస్తున్న మహా పాదయాత్ర జనవరి 7న హైదరాబాద్ చేరుతుంది. ఈ సందర్భంగా సరూర్‌నగర్ మైదానంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ దుంపటి నగేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు వివరాలు వెల్లడించారు.

5 నుంచి గ్రామసభలు

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: రఘునాథపాలెం మండలంలోని గ్రామ పంచాయతీలలో ఈనెల 5వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. 5న వి.వెంకటాయపాలెం, కోయచలక, శివాయిగూడెం, రాంక్యాతండా, పంగిడి, రేగులచలక, మంచుకొండ, వేపకుంట్ల, కోటపాడు, బూడిదంపాడు పంచాయతీలలో, 6న చింతగుర్తి, పాపటపల్లి, మల్లేపల్లి, ఈర్లపూడి, గణేశ్వరం, రఘునాథపాలెం గ్రామపంచాయతీలలో సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: ఈనెల 5న ఖమ్మంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ ఖమ్మం జిల్లా ప్రథమ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం సంఘ బాధ్యులు గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి చాట్ల సత్యనారాయణ, జిల్లా సమన్వయకర్త బంకా బాబురావు, చేకూరి నాగేశ్వరరావు, రాజరత్నం పాల్గొన్నారు.

ఏనుగుంట వంతెనకు మరమ్మతులు చేయాలి



రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న టీమాస్ నాయకులు

మయూరిసెంటర్, న్యూస్‌టుడే: బ్రిటీష్‌కాలం నుంచి ఖమ్మం ప్రజలకు సేవలు అందించిన ఏనుగుంట రైల్వే అండర్ బ్రిడ్జికి స్వల్ప మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని టీమాస్ జిల్లా బాధ్యుడు జబ్బార్ డిమాండ్ చేశారు. నగరంలో శిథిలావస్థకు చేరిన ఏనుగుంట బ్రిడ్జిని టీమాస్ ఒకటో పట్టణ కమిటీ ప్రతినిధి బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ముస్తఫానగర్ నుంచి శ్రీనివాస్‌నగర్‌ను కలుపుతూ బ్రిటీష్‌కాలంలో నిర్మించిన ఏనుగుంట అండర్‌బ్రిడ్జి పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా శిథిలావస్థకు చేరిందన్నారు. ప్రతినిధి బృందంలో టీమాస్ ఒకటవ పట్టణ కన్వీనర్ దాసరి నాగేశ్వరరావు, మహిళా కన్వీనర్ బాగం అజిత, ఐద్వా జిల్లా నాయకురాలు షేక్ మెహరున్నీసాబేగం, టీమాస్ బాధ్యులు ఉన్నారు.

ఎస్‌హెచ్‌జీ ఉత్పత్తుల విక్రయ కేంద్రం ప్రారంభం



ఎస్‌హెచ్‌జీ ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీవో

ఖమ్మంమయూరి సెంటర్, న్యూస్‌టుడే: మహిళా సంఘాలు తయారు చేసిన, సేకరించిన ఉత్పత్తులు, వస్తువులు నాణ్యత కలిగి ఉండాలని, వాటిపై వినియోగదారుడికి నమ్మకం కలగాలని డీఆర్‌డీవో వి.మురళీధర్‌రావు అన్నారు. మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా స్వయం సహాయ సంఘాల ఉత్పత్తుల విక్రయ కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల్లోని సభ్యులు స్వయంగా ఆర్థికాభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని తెలిపారు. వారు తయారు చేసిన వస్తువులు, ఉత్పత్తులను విక్రయించుకునేందుకు విపణిలో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. వాటిని సంఘాలు సద్వినియోగం చేసుకొని లాభాలు ఆర్జించాలని సూచించారు. అందుకోసమే డీఆర్‌డీఏలో ఎన్‌ఆర్‌ఎల్‌ఎం పథకానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. వస్తువులు నాణ్యత కలిగిఉన్నప్పుడే వినియోగదారుడు వాటి కొనుగోలుకు ఆసక్తి చూపిస్తారన్నారు. కార్యక్రమంలో ఏపీడీ ఇందుమతి, ప్రోగ్రామ్ అధికారులు శ్రీనివాస్, వసంతసేన్, రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు బాలికా విద్యపై వ్యాసరచన పోటీ

చింతకాని, న్యూస్‌టుడే: సావిత్రిబాయ్ పూలే జయంతి సందర్భంగా మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాల్లో 8, 9 తరగతుల విద్యార్థినీలకు వ్యాసరచన పోటీ నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మీరా హుస్సేన్, నాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ మహిళా ఫోరం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో 'బాలికా విద్య- ఆవశ్యకత' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పశుపోషణ పట్ల అప్రమత్తత అవసరం

పాతర్లపాడు, నేరడ(చింతకాని), న్యూస్‌టుడే: పశుపోషన పట్ల పూర్తి స్థాయిలో అవగాహనతో ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ అరుణాభారతి రైతులకు సూచించారు. మండల పరిధిలోని పాతర్లపాడు, నేరడ గ్రామాల్లోని పశువులకు గాలికుంటు నివారణకు టీకాలను మంగళవారం వేశారు. పాతర్లపాడులో 647, నేరడలో 528 పశువులకు టీకాలు వేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు పశుపోషన పట్ల అవగాహన కల్గించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గోపాలమిత్రలు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యకిరణాల వెలుగుల్లో కల్యాణ వేంకటేశ్వరుడి దర్శనం

ధనుర్మాసంలో గర్భగుడిలోకి సూర్య కిరణాల వెలుగులు స్వామివారి పాదాలను తాకుతూ రోజురోజుకూ పైపైకి వచ్చి స్వామివారి శిరస్సు వరకు ప్రకాశిస్తూ ఆ వెలుగుల్లో కల్యాణ వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిస్తుండటం ఈ ఆలయ ప్రత్యేకత. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతిలో లాగానే ఉన్న కోనేటిలా ఇక్కడ ఆలయం ఉత్తర దిక్కున కూడా వైరా నది గలగలా పారుతుంటుంది. ఆలయ ముఖ ద్వారం కూడా తూర్పు దిక్కుకు తిరిగి ఉండటం మరో ప్రత్యేకత. ఆలయంలో శ్రీకల్యాణ వేంకటేశుడు పద్మావతి, అలివేలు మంగమ్మ సమేతంగా ఏకకాలంలో ఇక్కడికి వచ్చే భక్తులకు ముగ్ధ మనోహరంగా దర్శనమిస్తూ కోర్కెలు తీర్చే దేవుడిగా పూజలందుకుంటున్న మహదేవపురం గ్రామంలోని 300 ఏళ్ల పైచిలుకు చరిత్ర కలిగిన పురాతన శ్రీవేంకటేశ్వరాలయం విశిష్టత.

మహదేవపురం(మధిర పట్టణం), న్యూస్‌టుడే

ఏటా ఒక్కపర్యాయమే అది కూడా ధనుర్మాసంలో మాత్రమే గర్భగుడిలోకి సూర్యకిరణాలు ప్రసరిస్తుంటాయి. డిసెంబరు 15న ధనుర్మాసం ప్రారంభ సమయం నుంచి ఈ కిరణాల వెలుగులు ఆలయంలోకి ప్రవేశిస్తాయి. తొలుత స్వామివారి పాదాలను తాకి రోజురోజుకు క్రమక్రమంగా కిరణాల వెలుగులు పైపైకి వస్తుంటాయి. ఇలా జనవరి 15వ తేదీ వరకు స్వామివారి శిరస్సు దాకా చేరుకుని దేవదేవుడు సూర్య కిరణాల వెలుగుల్లో భక్తులకు దర్శనమిస్తుంటాడు. వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఏటా పాల్గుణ పౌర్ణమి పర్వదినాన స్వామివారికి శాంతి కల్యాణం నిర్వహిస్తుంటారు. ఆలయంలోని ఉత్సవ విగ్రహాలు సైతం పురాతన ప్రాచీన విశిష్టతను కలిగి ఉంటాయి.

రాయపట్నం వేణుగోపాలస్వామి వారు సైతం ఇక్కడికే...

మహదేవపురం గ్రామానికి సమీపంలో ఉన్న రాయపట్నం గ్రామానికి చెందిన మల్లెంపాటి వంశీయులు పురాతన కాలంలో పెళ్లి కూతుర్ని మీనాలో తీసుకెళ్తుండగా మహదేవపురం గ్రామ సమీపాన ఉన్న ఈ ఆలయానికి దగ్గర్లోనే మీనాను దించే సమయంలో పెద్దపాటి శబ్దం రావడంతో అక్కడ తవ్విచూడగా అపురూపమైన శ్రీవేణుగోపాలస్వామి విగ్రహం బయటపడింది. ఈ విగ్రహాన్ని తమ స్వగ్రామమైన రాయపట్నం తీసుకెళ్లి ప్రతిష్ఠించి వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించారు. నిత్యపూజలు చేస్తూ ఏటా 5 రోజుల పాటు కల్యాణోత్సవాలు నిర్వహించిన అనంతరం చైత్రపూర్ణమి పర్వదినాన స్వామివారికి శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించి మరుసటి రోజు విగ్రహం దొరికిన సమీపంలోని మహదేవపురం గ్రామానికి తీసుకెళ్లి అక్కడ వైరా నదిలో చక్రస్నానం చేయించి స్వామివారిని గ్రామసేవ ఊరేగింపు నిర్వహించడం పురాతన ఆనవాయితీగా వస్తోంది.



ఈనెల 15 వరకే అద్భుతం సాక్షాత్కారం



సూర్య కిరణాల వెలుగులు ప్రసరించే మహదేవపురం ఆలయం

పురాతన చరిత్ర ఈ కోవెల సొంతం
- శ్రీనివాసుల వేంకటకృష్ణమాచార్యులు, ఆలయ ప్రధానార్చకులు



300 ఏళ్లకు పైబడిన పురాతన చరిత్ర ఈ కల్యాణ వేంకటేశుడి కోవెల సొంతం. అప్పట్లో ఆలయం దిగువగా ఉండటంతో వైరా నది ఉద్ధృతంగా ప్రవహించిన సమయంలో ఆలయం మొత్తం నీటిలో మునుగుతూ ఉండేది. తర్వాత 2008లో ఈ ఆలయ పునర్నిర్మాణం జరిగింది. ఇక్కడ ఆలయ గర్భగుడిలోకి ధనుర్మాసంలో సూర్యకిరణాల వెలుగుల కాంతిలో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.

మానసిక వికలాంగులకు చేయూత

మధిర, న్యూస్‌టుడే: వృద్ధులు, వితంతువులు, మానసిక వికలాంగులకు చేయూతనివ్వడంలోనే సంతృప్తి ఉందని ఆర్య వైశ్య సంఘం, తెరాస నాయకులు కుంచం కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం తన కుమారుడు సాయి భరత్‌గుప్తా జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక మానసిక వికలాంగుల సేవాసదనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. నేటి సమాజంలో కొందరు డబ్బును మితిమీరిన విలాసాలు కొనసాగిస్తున్నారని అలా కాకుండా తన కుమారుడు పుట్టిన రోజు వేడుకలను మానసిక వికలాంగుల సేవాసదనంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి సమక్షంలో కేక్ కట్ చేసి వారికి మిఠాయిలు పంచారు. అన్నదానానికి గానూ 25 కేజీల బియ్యాన్ని, 20 కేజీల కందిపప్పును అందజేశారు. కార్యక్రమంలో కుంచం మల్లేశ్వరి, సతీష్‌కుమార్, పి.కోటేశ్వరరావు, సేవాసదనం సిబ్బంది, సత్యనారాయణ పాల్గొన్నారు.

విగ్రహాన్ని ధ్వంసం చేసిన దోషులను శిక్షించాలి

మధిర, న్యూస్‌టుడే: కూసుమంచి ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న జాతిపిత గాంధీజీ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయటం హేయమైన చర్య అని శ్రీ వాసవీ ఆర్యవైశ్య కల్యాణ మండపం అధ్యక్షుడు ఇరకుళ్ల లక్ష్మీనర్సింహారావు అన్నారు. మంగళవారం కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం దోషులను గుర్తించి వారికి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి విద్రోహ చర్యలు మరోసారి జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రసాదరావు, నర్సింహమూర్తి, రాధాకృష్ణమూర్తి, రామబ్రహ్మం, సూర్యప్రకాశరావు, ముత్యాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చింతకాని, న్యూస్‌టుడే: రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా చింతకాని ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. డాక్టర్ శ్రీకాంత్, శిరీష, ఫార్మసిస్ట్ సునీత, ప్రధానోపాధ్యాయుడు శ్యాంబాబు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

తల్లిపాలే శ్రేయస్కరం

చింతకాని, న్యూస్‌టుడే: అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించటం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆరు నెలల వరకూ పిల్లలకు తల్లిపాలే తాగించేలా అవగాహన కల్గించాలని ఆయన సూచించారు. ఆశా కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ గర్భిణులు, బాలింతలు, జ్వరపీడితుల సమాచారం సేకరించి ఎప్పటికప్పుడు ఏఎన్ఎంలు, వైద్యాధికారులకు తెలియపర్చాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మధుసుధన్‌రావు, ఆరోగ్య పర్యవేక్షకులు జయపాల్, విజయకుమార్, కావేటి మంగమ్మ, ఏపీఎంవో భాస్కర్‌రావు పాల్గొన్నారు.

సేవ చేయడంతోనే ఆనందం

ఎరుపాలెం, న్యూస్‌టుడే: ప్రతీ వ్యక్తి సేవా గుణం కలిగి ఉండాలని తెరాస జిల్లా నాయకులు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, లింగాల కమలరాజు పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మామునూరు గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం రాత్రి తెరాస మండల అధ్యక్షుడు, సర్పంచి గూడూరు రమణారెడ్డి పేదలకు చీరలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చేసిన సభలో వారు మాట్లాడారు. గ్రామంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి వృద్ధులకు సేవ చేస్తున్న రమణారెడ్డి అభినందనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు అంకసాల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు మారాబత్తుల శారమ్మ, సామునూరి కృష్ణార్జున రాజు, శీలం అక్కమ్మ, తెరాస నాయకులు పుల్లారెడ్డి, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, శీలం ఉమా పాల్గొన్నారు.

తెరాసది రైతు ప్రభుత్వం

బోనకల్లు, న్యూస్‌టుడే: తెరాస రైతుల ప్రభుత్వం అని మరోసారి ముఖ్యమంత్రి రుజువు చేశారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బందం శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయానికి జనవరి ఒకటి నుంచి 24 గంటల విద్యుత్ ఇస్తున్నందుకు మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి తెరాస నాయకలు క్షీరాభిషేకం చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం వస్తే రైతులకు 24 గంటల కరెంటు వస్తుందని ముఖ్యమంత్రి చెప్తే నాడు నమ్మలేదని, ఆప్పుడు చేసి చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల నాయకులు కాకాని శ్రీనివాసరావు, రేగళ్ల వీరయ్య, తాళ్లూరి డేవిడ్, మోర్ల నరసింహారావు, వెనిగళ్ల మురళీ, బోయినపల్లి పకీరయ్య, ఆదూరి ప్రసాద్ పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తెరాస నాయకులు

మద్యం గొలుసు కట్టు దుకాణాల నిషేధ ఉద్యమానికి బాసట

మడుపల్లి(మధిర పట్టణం), న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధిలోని మడుపల్లిలో మహిళల ఆధ్వర్యంలో జరుగుతున్న మద్యం గొలుసుకట్టు దుకాణాల నిషేధ పోరాటానికి వైకాపా నుంచి పూర్తి మద్దతు అందిస్తామని వైకాపా జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు పేర్కొన్నారు. మడుపల్లిలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. ఈ సమస్యపై గ్రామానికి చెందిన మహిళలందరితో కలిసి త్వరలోనే జిల్లా ఉన్నతాధికారులను కలిసి సమస్య విన్నవిస్తామని హామీ ఇచ్చారు. వైకాపాతోనే సంక్షేమపాలన సాధ్యమవుతుందని తెలంగాణలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అధ్యక్షుడు దారెల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు అయిలూరి ఉమామహేశ్వరరెడ్డి, దేవంబొట్ల శ్రీనివాసరావు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు రోసిరెడ్డి, యరమల లక్ష్మారెడ్డి, మస్తాన్‌పాషా, రాఘవరెడ్డి, ధర్మారావు, శివ పాల్గొన్నారు.



వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న సుధీర్‌బాబు

ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నించడంలో కాంగ్రెస్ విఫలం

బోనకల్లు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న తెరాస ప్రభుత్వాని ప్రశ్నించడంలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందిందని వైకాపా జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో కలకోట గ్రామానికి చెందిన 15 కుటుంబాలు ఆయన సమక్షంలో వైకాపాలో చేరాయి. వారందరికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మధిర నియోజకవర్గ ఇన్‌ఛార్జి దారెల్లి అశోక్, మండల అధ్యక్షుడు షేక్ మౌలాలీ, జిల్లా కార్యదర్శి మర్రి ప్రేమ్‌కుమార్, జ్ఞానేసు, పుల్లయ్య, ఎస్డీ బాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులుగా మారిన చిన్నారులు

ఎరుపాలెం, న్యూస్‌టుడే: ఎర్రుపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో జరిగిన స్వయం పాలన దినోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠ్యాంశాలు బోధించారు. ఉత్తమ బోధనలు చేసిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, శ్రీలక్ష్మీ, రామలక్ష్మీ, వరరామలక్ష్మీ పాల్గొన్నారు.



స్వయం పాలన దినోత్సవంలో చిన్నారులు

టీబీ వ్యాధిపై అవగాహన కల్పించాలి

ఎరుపాలెం, న్యూస్‌టుడే: టీబీ ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారులు జి.రాజు. డి.శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన ఆశా కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రెండు వారాలు మించి దగ్గుతో కూడిన జ్వరంతో ఉంటే పీహెచ్‌సీలో పరీక్షలు చేయించాలన్నారు. నూతనంగా వచ్చిన మందులు ప్రతీ రోజూ మింగాలన్నారు. సీహెచ్‌ఓ ప్రసన్నకుమారి, హెచ్‌ఈఓ సదాశివరావు, పర్యవేక్షకులు లంకా కొండయ్య, జయలక్ష్మీ, లక్ష్మీకాంతమ్మ, సిబ్బంది సాయిరెడ్డి, సుధాకర్, రత్నమాల, సరళ పాల్గొన్నారు.

మధిర

అధిక ఫీజు వసూళ్లపై ప్రభుత్వానికి కొరవడిన చిత్తశుద్ధి

మధిర పట్టణం, న్యూస్‌టుడే: ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో అధిక ఫీజులు వసూళ్ల నియంత్రణపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడిందని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్రాణపు మధు విమర్శించారు. మధిరలోని బోడేపూడి భవన్‌లో మంగళవారం జరిగిన ఆ సంఘం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం నియమించిన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ సైతం తేల్చేసిందని మండిపడ్డారు. ప్రయివేటు, కార్పొరేట్ సంస్థల ఫీజుల జులుంకు అడ్డుకట్ట వేసేవరకు పోరాడతామని హెచ్చరించారు. బాధ్యులు గోపాలకృష్ణ, మస్తాన్, కోటి, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు


మధిర: పాశురాన్ని అందజేస్తున్న భక్తులు


చింతకాని: ప్రదర్శన నిర్వహిస్తున్న గోపయ్య మాలధారులు

మధిర, న్యూస్‌టుడే: స్థానిక వర్తక సంఘం ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పాసురాన్ని మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు అందజేయగా కంఠమాలను ఖమ్మానికి చెందిన గరిసె రవికుమార్ సమర్పించారు. ఇంటింటా గోదా అమ్మవారు కార్యక్రమంలో భాగంగా దాచేపల్లి ముత్యాలరావు ఇంట్లో గోదా అమ్మవారు విగ్రహాన్ని ఉంచి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నుంచి అమ్మవారిని మంగళవాయిద్యాలతో ఇంటికి తోడ్కొని వెళ్లారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గోపయ్య మాలధారుల జ్యోతి ప్రదర్శన

జగన్నాధపురం(చింతకాని), న్యూస్‌టుడే: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామ తిరుపతమ్మ మాలధరించిన గోపయ్య స్వాముల ప్రదర్శనతో కిక్కిరిసిపోయింది. చింతకాని, బోనకల్లు మండలాలకు చెందిన సుమారు 750 మంది స్వాములు గ్రామంలో జ్యోతి ప్రదర్శన, విగ్రహ ప్రదర్శనలో పాల్గొన్నారు. దీంతో గ్రామంలో గోపయ్య స్వాముల సంకీర్తనతో మార్మోగిపోయింది. గురుస్వామి కందా గోపి, బోళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామంలో జ్యోతి ప్రదర్శన కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. లక్ష్మీతిరుపతమ్మ, గోపయ్య స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు


కమలాపురంలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచి వీరారెడ్డి

కమలాపురం, వల్లభి(ముదిగొండ), న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించటానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఈవోఆర్డీ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. మండలంలోని కమలాపురం, చిరుమర్రి, పెద్దమండవ, మల్లారం, వల్లభి గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభలకు అన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవటంపై గ్రామసభల్లో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉంచాలని కమలాపురంలో రైతులు కోరారు. భూసార పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని గ్రామసభలో కోరారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజలు అధికారులను ప్రశ్నించారు. అన్ని శాఖల అధికారులు గ్రామసభలకు హాజరు కాకపోవటం వల్ల సమస్యలపై గ్రామసభలో చర్చించలేకపోయామని కమలాపురం సర్పంచి బత్తుల వీరారెడ్డి పేర్కొన్నారు. గ్రామసభలకు అన్ని శాఖల అధికారులు హాజరైతే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. సర్పంచులు బిచ్చాల భిక్షం, కుక్కల లాజర్, లంకెల లక్ష్మి, బత్తుల వీరారెడ్డి, ఇనుప బాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామ సభలతో ప్రజాసమస్యల పరిష్కారం

బొప్పారం, నాగిలిగొండ(చింతకాని), న్యూస్‌టుడే: గ్రామ సభలతో ప్రజాసమస్యలు పరిష్కారమవుతాయని పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలో బొప్పారం, నేరడ, నాగిలిగొండతోపాటు పలు గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే గ్రామ సభల్లో భాగంగా వీటిని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు షేక్ బోదల్‌భీ, చెవుల వెంకట్రావమ్మ, జమ్ముల కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శశికళ, కొండపల్లి అనీల్, ఏఈవోలు రాము, హరికృష్ణ, తాహియా, శ్రీకాంత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నాగయ్యకు ఘనంగా వీడ్కోలు

పాతర్లపాడు(చింతకాని), న్యూస్‌టుడే: విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దినప్పుడే ప్రజల మన్ననలు పొందుతారని ఎంఈవో అబ్రహం పేర్కొన్నారు. మండల పరిధిలోని పాతర్లపాడు హెచ్‌సీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అత్తులూరి నాగయ్య పదవీ విరమణ సభ మంగళవారం జరిగింది. నాగయ్య విద్యాభివృద్ధికి చేసిన సేవలను పలువురు అభినందించారు. నాగయ్య-శ్రీదేవి దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు చలపతిరావు, మాజీ అధ్యక్షుడు కృష్ణమోహన్, నాగులవంచ, పాతర్లపాడు, తిమ్మినేనిపాలెం, చిన్నమండవ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కన్నయ్య, చావా దుర్గాభవాని, సుకుమారి, మధుసుదన్‌రెడ్డి, పీఎస్ హెచ్‌ఎం వలపర్ల కృష్ణ, కాంప్లెక్స్ కార్యదర్శి కంచుమర్తి పుల్లయ్య, పలు సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో అబ్రహం

నగర పంచాయతీలో సమస్యలపై సర్వే


నగర పంచాయతీలోని 20వ వార్డులో సర్వే చేస్తున్న టీమాస్ ప్రతినిధులు

మధిర పట్టణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డులో టీమాస్ ఆధ్వర్యంలో 'కొట్లాడుదాం.. కదలిరండి' అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. టీమాస్ బాధ్యులు పాపినేని రామనర్సయ్య, శీలం నర్సింహారావు, ఆవుల శ్రీను, మండవ కృష్ణారావు బృందం వార్డులోని ప్రతివీధికి వెళ్లి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిదీపాలు వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు వార్డువాసులు ఏకరవు పెట్టుకున్నారు. తొలిరోజున 20వవార్డులో పూర్తిస్థాయిలో సర్వే జరిపారు. మొత్తం వార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని టీమాస్ ప్రతినిధులు చెప్పారు.

ప్రజా సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

వనంవారికిష్టాపురం(ముదిగొండ), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయిందని టీ-మాస్ జిల్లా నాయకులు బంకా మల్లయ్య, వాసిరెడ్డి వరప్రసాద్ విమర్శించారు. మండలంలోని వనంవారికిష్టాపురం, కట్టకూరు గ్రామాల్లో మంగళవారం టీ-మాస్ ఆధ్వర్యంలో సమస్యలపై అధ్యయన కార్యక్రమం చేపట్టారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సమస్యల సేకరణ అనంతరం ఈనెల 16, 17, 18 తేదీలలో మండల కేంద్రంలో రిలే దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్య, కల్యాణ్, ప్రభావతి, నాగరాజు, కందుల భాస్కర్‌రావు, రామాచారి పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా మామునూరు

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: మామునూరు గ్రామ పంచాయతీలో 145 మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతంగా నిర్మించేందుకు కృషి చేసిన సర్పంచి గూడూరు రమణారెడ్డి, వార్డు సభ్యులను ఎంపీడీఓ డి.శ్రీనివాసరావు అభినందించారు. మామునూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో గ్రామ పంచాయతీని బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీగా గుర్తిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎంపీటీసీ సభ్యురాలు మారాబత్తుల శారమ్మ, ఈఓఆర్డీ రాంబాబు, ఏపీఓ కృష్ణ, కార్యదర్శి హరిలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక ప్రణాళిక


వార్డుల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని సమీక్షిస్తున్న ఛైర్‌పర్సన్ నాగరాణి

మధిర పట్టణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఛైర్‌పర్సన్ నాగరాణి పేర్కొన్నారు. మంగళవారం 13, 14, 15, 16, 17 వార్డుల్లో కమిషనర్ దేవేందర్‌తో కలిసి పర్యటించి పారిశుద్ధ్యం పరిస్థితిపై సమీక్షించారు. వార్డు కౌన్సిలర్లు ములకలపల్లి వినయ్‌కుమార్, బొడ్డు నాగేశ్వరరావు, మునుగోటి వెంకటనాగలక్ష్మి, గుండెమెడ పావని, వీరమాచినేని నాగసులోచన, మెప్మా టీఎంసీ సుజాత పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల కాలమానిని ఆవిష్కరణ

మధిర పట్టణం, న్యూస్‌టుడే: తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మధిర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానినులను, దైనందినులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. మధిర తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నాయకులు సూర్యదేవర శివరామకృష్ణ, నల్లమల శ్రీనివాసరావు, సూర్యప్రకాశరావు, భాస్కరరావు, సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆసంఘం బాధ్యులు అమరావతిలోని ఏపీ సచివాలయంలో చంద్రబాబును కలసి ఆయన చేతుల మీదుగా కాలమానిలను ఆవిష్కరించారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మధిర మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానినులను, దైనందినులను మంగళవారం మధిరలో ఎస్టీవో ప్రసన్నకుమార్, ఎంఈవో ప్రభాకర్, ఎంపీడీవో ఆల్బర్ట్, ఎస్‌బీఐ శాఖ మేనేజరు రాజశేఖర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి తాళ్లూరి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం మండల బాధ్యులు ఎ.వినోదరావు, పి.నాగేశ్వరరావు, ఎస్‌కే నాగూర్‌వలీ, ఆర్.లక్ష్మణరావు, టి.వెంకటేశ్వర్లు, ఈ.వీరయ్య, ఎస్‌కే ఇబ్రహీం, ఆశీర్వాదం, భీంశంకర్ పాల్గొన్నారు.


బోనకలు: టీపీటీఎఫ్ దైనందినిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో ఇందిరాజ్యోతి

ఉపాధ్యాయ సంఘాల దైనందిని ఆవిష్కరణ

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: ఎర్రుపాలెంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో మంగళవారం పీఆర్టీయూ దైనందిని, కాలమానినిలను ఎంఈఓ వై.ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు ఆవిష్కరించారు. ఎంఈఓ మాట్లాడుతూ... మండలంలో ఉపాధ్యాయుల భర్తీకి చర్యలు చేపడతామన్నారు. ఏర్పాటు చేసిన కేక్ కోసి మిఠాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు వి.నాగరాజు, ఆర్.శ్రీను, రాష్ట్ర బాధ్యులు డి.వెంకటేశ్వరరావు, జిల్లా బాధ్యులు బి.రామారావు, సంగిరెడ్డి, బి.సీతారామిరెడ్డి, లింగయ్య, వివి.కృష్ణారెడ్డి, చిన్నప్ప, బాలకృష్ణ, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో....

ఎర్రుపాలెంలోని మండల విద్యా వనరుల కేంద్రం యూటీఎఫ్ దైనందిని ఎంఈఓ వై.ప్రభాకర్ మంగళవారం ఆవిష్కరించారు. దైనందిని, కాలమానినిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు దిక్సూచిలా ఉన్నాయని, ఉపాధ్యాయులు విద్యారంగ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బండారు నాగరాజు, అనుమోలు కోటేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, నాగరాజు, శ్రీలత, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.


మధిర పట్టణం: యూటీఎఫ్ కాలమానినిలు ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, ఎస్టీవో, ఎంఈవో

యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

నాగులవంచ(చింతకాని), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు టీఎస్ యూటీఎఫ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగులవంచలో సంఘం కాలమానిని, డైరీని మంగళవారం ఎంఈవో అబ్రహాం, సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లపై చర్చించారు. సంఘం మండలాధ్యక్షుడు షేక్ మీరాహుస్సేన్, కార్యదర్శి యు.నాగేశ్వరరావు, తోటకూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, కన్నయ్య, లక్ష్మీ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ దైనందిని ఆవిష్కరణ

బోనకల్లు, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) 2018 దైనందిని, కాలమానినిలను మంగళవారం ఎంఈవో ఇందిరాజ్యోతి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ.. ఈ ఏడాది మండలంలో పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యజిత్, రామరాజు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మొట్టమొదటగా ఏర్పాటైన సంఘం ఏపీటీఎఫ్ అన్నారు. సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యుడు రమేశ్, జానకీ, సౌభాగ్యలక్ష్మి, బేబి, మర్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.